## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం




మా పాఠకులకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు. సంక్రాంతి
సందర్భంగా మంగళవారం (14-1-2025)న
కార్యాలయానికి సెలవు. కావున బుధవారం
సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం
– ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి


సంపుటి: 03 సంచిక :165 మంగళవారం, జనవరి 14, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# పెట్టుబడంటే తెలంగాణే

**అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించాలి**

**పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రానికి పేరు.. దావోస్‌లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి**

**పరిశ్రమల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి.. నిరుటి దావోస్ ఒప్పందాల కార్యరూపంపై సంతృప్తి**



హైదరాబాద్, జనవరి 13 : "పెట్టుబడులంటేనే తెలంగాణ అనేలా ఉండాలి. అందుకు తగ్గట్లుగా మన ప్రణాళికలను రూపొందించాలి. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఇప్పటికే దేశంలో అందరి దృష్టిని తెలంగాణ ఆకర్షిస్తోంది. విదేశీ కంపెనీలు కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణం ఉంది. దావోస్ పర్యటన సందర్భంగా.. ప్రపంచ ఆర్థిక సదస్సు(డబ్ల్యూఈఎఫ)లో మరిన్ని కంపెనీలను ఆకర్షించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నెల 20 నుంచి దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫకు ఆయన వెళ్లనున్నారు. అంతకంటే ముందు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఈ నేపథ్యంలో.. గత ఏడాది దావోసలో జరిగిన డబ్ల్యూఈఎఫ్‌లో కుదుర్చుకున్న ఒప్పందాలు, వాటి పురోగతిపై సోమవారం తన నివాసంలో మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర అధికారులతో సీఎం రేవంత్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ఏడాది దావోస్ ఒప్పందాల మేరకు ప్రాజెక్టులు ఏయే దశల్లో ఉన్నాయి? ఎన్ని ప్రారంభమయ్యాయి? అనే వివరాలను సీఎం రేవంత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా


(మిగతా 2వ పేజీలో)




# స్వగ్రామంలో బాబు బిజీ

**ఓవైపు సంక్రాంతి సంబరాలు.. మరోవైపు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**నారావారిపల్లెలో మహిళలు, పిల్లలకు వివిధ పోటీలు**

**ప్రధానాకర్షణగా దేవాన్ష్.. పిల్లలతో కలిసి సందడి**

తిరుపతి, జనవరి 13 : ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో బిజీబిజీగా గడిపారు. ఓవైపు కుటుంబ సభ్యులతో కలసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటూనే.. మరో వైపు సొంతూరి అభివృద్ధికి పలు శంకుస్థాపనలు చేశారు. పండుగ సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ దంపతులు గ్రామంలో మహిళలకు, పిల్లలకు ఏర్పాటు చేసిన పలు రకాల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. గతేడాది సోదరుడు రామ్మూర్తినాయుడి మృతితో ఈ పర్యాయం సంక్రాంతికి చంద్రబాబు కుటుంబం స్వగ్రామానికి వస్తుందో రాదోనని అందరూ అనుకున్నారు. అయితే పండుగ జరుపుకొన్నా జరుపుకోకపోయినా ఆనవాయితీ ప్రకారం వచ్చారు. చంద్రబాబు, లోకేశ్ దంపతులతో పాటు ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, వారి చిన్న కుమార్తె తేజస్విని, అల్లుడు ఎంపీ భరత్‌లతో పాటు సన్నిహిత బంధువులు వచ్చారు.

**పోటీలు.. విజేతలకు బహుమతులు**

నారావారిపల్లెలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో సోమవారం ఉదయం ముగ్గుల పోటీలు


(మిగతా 2వ పేజీలో)




# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై దాడి చేశారనే ఆరోపణలతో అదుపులోకి..**

**హైదరాబాద్‌లో ఓ టీవీ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చి బయటికి వస్తుండగా అరెస్టు**

**కరీంనగర్‌కు తరలించిన పోలీసులు.. ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ శ్రేణులు**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌తో దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలతో హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఓ టీవీ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చి బయటికి వస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తరలించారు. ఈ క్రమంలో తీవ్ర హైడ్రామా చోటు చేసుకుంది. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్‌తో పాడి కౌశిక్‌రెడ్డి వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరుల సమక్షంలోనే సంజయ్‌ను నువ్వు ఏ పార్టీలో ఉన్నావంటూ కౌశిక్‌రెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడివి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎమ్మెల్యే సంజయ్‌పై దాడి చేశారంటూ ఆయన పీఏ, సమావేశంలో గందరగోళం సృష్టించారంటూ స్థానిక ఆర్డీవో కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో పోలీసులు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై వివిధ సెక్షన్ల కింద మూడు కేసులు నమోదు చేశారు. ఆయనను అరెస్టు చేసేందుకు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడి జూబ్లీహిల్స్ రోడ్ నం 36 ప్రాంతంలో ఓ టీవీ చానెల్‌లో ఇంటర్వ్యూ ఇచ్చి బయటికి వస్తున్న సమయంలో అదుపులోకి తీసుకుని కరీంనగర్‌కు తరలించారు. చాలా సేపు ఆయన ఎక్కడున్నదీ బయటికి చెప్పలేదు. అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని త్రీటౌన్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. కౌశిక్‌రెడ్డి అరెస్టు నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసనలకు దిగవచ్చనే అంచనాతో పోలీసులు ముందస్తుగానే భారీ భద్రత ఏర్పాటు చేశారు. మరోవైపు కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్దకు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, నేతలు ఏనుగు రవీందర్‌రెడ్డి, దావ వసంత, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు చేరుకున్నారు. కౌశిక్‌రెడ్డి అరెస్టును ఖండిస్తూ


(మిగతా 2వ పేజీలో)


## తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి: డిప్యూటీ సీఎం పవన్





## కిషన్‌రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు.. హాజరైన ప్రధాని

న్యూఢిల్లీ:కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సోమవారం (జనవరి13) సాయంత్రం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రధాని తొలుత తులసి చెట్టుకు పూజ చేశారు. అనంతరం గంగిరెద్దులకు అరటిపళ్ళు తినిపించి,నూతన వస్త్రాలు బహుకరించారు. భోగి రోజు కావడంతో


(మిగతా 2వ పేజీలో)




# త్రివేణి సంగమం భక్తజన సంద్రం

**ప్రయాగ్‌రాజ్‌లో మొదలైన మహా కుంభమేళా**

**తొలిరోజు కోటిన్నర మంది భక్తుల పుణ్య స్నానాలు**

**జై శ్రీరామ్, హరహర మహాదేవ.. నినాదాల హోరు**

న్యూఢిల్లీ, జనవరి 13 : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా ప్రారంభమైంది. త్రివేణి సంగమంలో (గంగ, యమున, సరస్వతి) పుష్య పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున భక్తులు తొలి స్నానాలు ఆచరించడంతో 45 రోజులు సాగే ఈ మహాపర్వానికి తెర లేచింది. వాయిద్యాల చప్పుళ్లు, భజనలతో సంగమ తీరం అలౌకిక ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జై గంగామయి, జై శ్రీరామ్, హరహర మహాదేవ... అంటూ స్నానఘట్టాలు హోరెత్తుతున్నాయి. తొలిరోజు 1.5 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్టు అంచనా. ఈ మహా కుంభమేళాకు దాదాపు 40 కోట్లమంది భక్తులు తరలివస్తారని అంచనా. అంటే.. రష్యా, అమెరికా వంటి అగ్రదేశాల జనాభా కంటే కూడా అధికంగానే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నారు.

**ఏకంగా 'నగరాన్నే' నిర్మించేశారు.**

నాలుగు వేల హెక్టార్లలో 'మహా కుంభమేళ' నగరాన్నే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇది ప్రపంచంలోనే అతి విస్తారమైన తాత్కాలిక నగరం. ఇక్కడ ఏ సమయంలోనైనా యాభై లక్షలమంది నుంచి కోటిమంది


(మిగతా 2వ పేజీలో)


మొదటి బహుమతి అందుకుంటున్న వేల్పుల లక్ష్మి


రెండవ బహుమతి అందుకుంటున్న కళావతి


మూడవ బహుమతి అందుకుంటున్న సూర్య కళావతి


నాలుగవ బహుమతి అందుకుంటున్న మమత


ఐదవ బహుమతి అందుకుంటున్న విజయలక్ష్మి

## ప్రసన్నాయపల్లి గ్రామంలో

# ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గుల పోటీలలో పాల్గొన్న 78 మంది మహిళలు
- మొదటి బహుమతి: వేల్పుల లక్ష్మి రెండవ బహుమతి: కళావతి
- మూడవ బహుమతి: సూర్య కళావతి
- నాలుగవ బహుమతి: మమత
- ఐదవ బహుమతి: విజయలక్ష్మి

రాప్తాడు మండలం, ప్రసన్నాయపల్లి, జనసముద్రం న్యూస్ జనవరి 13 : రాప్తాడు మండలం ప్రసన్నాయపల్లి గ్రామంలో పంజగల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో 78 మంది మహిళలు పాల్గొన్నారు. చక్కనైన ముగ్గులు వేసి సంప్రదాయాలను చాటారు . అనంతరం పంజగల శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం అన్నారు సంప్రదాయాలను గౌరవించడంలో మహిళలే ముందు వరుసలో ఉంటున్నారు అని కొనియాడారు ఈ రోజున అన్ని రంగాల్లో మహిళలు ముందుంటున్నారని తెలిపారు మహిళల నైపుణ్యాన్ని వెలికితీయడానికే సంక్రాంతి ముగ్గుల పోటీలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పంజగల శ్రీనివాసులు తెలిపారు . ఈ సందర్భంగా ఐదు కన్సోలేషన్ బహుమతులు మరియు పార్టిసిపేట్ అందరికీ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పంజగల ప్రసన్న, ఆర్గనైజర్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంజగల శ్రీనివాసులు, ఆటో శ్రీనివాసులు, రాఘవయ్య, సుబ్రహ్మణ్యం, పరశురాముడు, అనిల్ కుమార్, సుధాకర్, రంగా నాయుడు, ప్రవీణ్ కుమార్, వీరాంజి తదితరులు పాల్గొన్నారు



# స్వగ్రామంలో బాబు బిజీ

నిర్వహించగా పరిసర గ్రామాలకు చెందిన మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీలను చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, ఆమె తల్లి వసుంధర తదితరులు పరిశీలించారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అందరికీ ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున నగదు బహుమతి అందించారు. అనంతరం పిల్లలకు బెలూన్ బ్లాస్టింగ్, గన్నీ బ్యాగ్ రేస్, మ్యూజికల్ ఛైర్స్, లెమన్ అండ్ స్పూన్, పొటాటో గ్యాదరింగ్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మంత్రి లోకేశ్ కొంతసేపు యాంకర్‌గా వ్యవహరించి పిల్లలను ఉత్సాహపరిచారు. ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. సంబరాల్లో చంద్రబాబు మనవడు దేవాన్ష్ ప్రధానాకర్షణగా మారారు. నారావారిపల్లెతోపాటు పరిసరగ్రామాలకు చెంది న పిల్లలతో కలసి కిందనే కూర్చుని చిట్‌చాట్ చేశారు. వారి పేర్లు, అభిరుచులు తెలుసుకున్నారు. అలాగే తన ఇష్టాలు కూడా వారితో చెప్పారు. పిల్లలతో కొంతసేపు ఫుట్‌బాల్ ఆడారు. అందరికీ షేక్ హ్యాండ్ ఇచ్చి మాట్లాడారు. పిల్లల ఆటల పోటీల్లో తానుకూడా పాల్గొన్నారు. బెలూన్ బ్లాస్టింగ్, గన్నీ బ్యాగ్ రేస్ పోటీల్లో పాల్గొన్న దేవాన్ష్ గన్నీ బ్యాగ్ రేసులో కన్సొలేషన్ బహుమతి గెలుచుకున్నారు. దేవాన్ష్ సాయంత్రం బంధువుల పిల్లలతోకలసి అలంకరించిన ఎద్దులబండిపై గ్రామంలో అటూ ఇటూ తిరుగుతూ అందరినీ ఆకట్టుకున్నారు.

### బిజీ షెడ్యూల్లోనూ ప్రజల నుంచీ అర్జీలు..

అటు సంబరాల్లో, ఇటు అభివృద్ధి కార్యకలాపాలతో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ చంద్రబాబు తన కోసం వచ్చిన సామాన్య ప్రజల నుంచీ అర్జీలు స్వీకరించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్, డీఐజీ శేముషీ బాజ్‌పాయ్, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గాలి భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు పునాది రాళ్లు

ఇంకోవైపు.. స్వగ్రామం అభివృద్ధిపై చంద్రబాబు దృష్టి సారించారు. అందులో భాగంగా రేవాండ్స్ కంపెనీ ద్వారా నారావారిపల్లె రైతులు బలరాం నాయుడు, జ్యోతిలకు డ్రిప్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఊరి పరిసరాల్లోని మూడు సచివాలయాల పరిధిలో అర్హులైన రైతులను ఏపీ సూక్ష్మ సాగునీటి పథకం (ఏపీఎంఐపీ) పరిధిలోకి చేర్చాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు. అలాగే రూ.4.27 కోట్లతో 33 కేవీ ఇన్‌డోర్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సబ్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయడంతో పాటు నారావారిపల్లె పరిధిలో 2 వేల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను, డిస్కమ్ సీఎండీ సంతోషరావును ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద రూ.3.21 కోట్లతో 26 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పొరుగునే వున్న ఎ.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ కింద ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేసేందుకు శ్రీసిటీ దత్తత తీసుకునే కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారు. రూ.1.10 కోట్ల వ్యయంతో కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్‌పీ ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఏఐ రోబోటిక్ ల్యాబ్, క్రీడా సామగ్రి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు.

కుప్పంలో 480 అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, పిల్లల సంక్షేమానికి పైలట్ ప్రాజెక్టు అమలు చేస్తున్న కేర్ అండ్ గ్రో సంస్థతో అదే ప్రాజెక్టును తిరుపతి జిల్లావ్యాప్తంగా అమలు చేసేలా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆయన సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేసింది. నారావారిపల్లెలోని 8 కేంద్రాలను తొలుత పైలట్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈజీ మార్ట్ సంస్థ- డీఆర్‌డీఏ వెలుగు మధ్య కూడా ఒప్పందం కుదిరింది. దీని ద్వారా నారావారిపల్లె పరిసరాల్లో గ్రామీణ మహిళలు ఇంటివద్ద నుంచే కిరాణా షాపులకు వస్తువులు సరఫరా చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందే కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారు. నారావారిపల్లె చుట్టూ ఐదు గ్రామాల పరిధిలోని 200 మంది మామిడి రైతులతో ఎఫ్‌పీవో ఏర్పాటుకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలను సీఎం రైతులకు అందజేశారు. నారావారిపల్లె పరిసరాల్లోని 15 మంది ఎస్సీ డ్వాక్రా సంఘాల మహిళలకు డీఆర్‌డీఏ, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ-ఆటోలు అందజేశారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

నినాదాలు చేశారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఆందోళన చేస్తున్నవారిని అరెస్టు చేసి కొత్తపల్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

### సమాధానం చెప్పలేకే అణచివేత: కేటీఆర్

రైతు రుణమాఫీని ఎగవేసి, దళితబంధుకు పాతరేసిన కాంగ్రెస్ సర్కారును ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేక సీఎం అణచివేత చర్యలకు దిగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టు అక్రమం, అత్యంత దుర్మార్గమని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "పూటకో అక్రమ కేసు పెట్టడం, రోజుకో బీఆర్ఎస్ నేతను అన్యాయంగా అరెస్టు చేయడం రేవంత్ సర్కారుకు అలవాటుగా మారింది. సీఎం చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి దిగజారుడు పనులకు దిగుతున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన సీఎంపై చర్య తీసుకోవాల్సిందిపోయి, ప్రజల పక్షాన ప్రశ్నించిన కౌశిక్‌రెడ్డిపై కేసులు పెట్టడమే ఇందిరమ్మ రాజ్యమా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

### వెంటనే విడుదల చేయాలి: హరీశ్‌రావు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజా ప్రతినిధులపై అక్రమంగా కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్‌రావు మండి పడ్డారు. అణచివేతలు, నిర్బంధాలు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ బెదరదన్నారు. అక్రమం గా అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### సంజయ్ దురుసుగా మాట్లాడారు: గంగుల

కరీంనగర్: సమీక్షా సమావేశంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటికి లాక్కెళ్లారని.. ఆయనే గొడవకు కారణమంటూ అక్రమ కేసులు పెట్టడం ఏమిటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మండిపడ్డారు. కరీంనగర్‌లోని తన నివాసంలో సోమవారం గంగుల మీడియాతో మాట్లాడారు. "అధికారిక సమావేశానికి ఆహ్వానిస్తేనే నేను, కౌశిక్‌రెడ్డి వెళ్లాం. సమావేశం ప్రారంభంలోనే ఎమ్మెల్యే సంజయ్ తన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డిని మాటలతో అసహనానికి గురిచేశారు. దీనితో ఆగ్రహించిన కౌశిక్‌రెడ్డి ముందు నీది ఏ పార్టీనో చెప్పి ప్రసంగించాలని నిలదీశారు. ఈ సమయంలో కౌశిక్‌రెడ్డిపైనే సంజయ్ దురుసుగా ప్రవర్తించారు" అని తెలిపారు. అక్కడే ఉన్న మంత్రులు దీనిని అడ్డుకోకపోగా.. క్షణాల్లో వచ్చిన పోలీసులు కౌశిక్‌రెడ్డిని బలవంతంగా లాక్కెళ్లి బయటకు నెట్టేశారని మండిపడ్డారు.

### కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేస్తే నేనూ చేస్తా..: ఎమ్మెల్యే సంజయ్

గతంలో కాంగ్రెస్, టీడీపీ, బీఎస్పీ, ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్న కేసీఆర్, కేటీఆర్‌లు తమ పదవులకు రాజీనామా చేస్తే తాను కూడా రాజీనామా చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాడి చేశారంటూ నమోదైన కేసుకు సంబంధించి ఆయన కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడారు. కౌశిక్‌రెడ్డి తన హక్కులకు భంగం కల్పించారని, చేతిపై కొట్టారని, అవమానించారని పేర్కొన్నారు. తనపై జరిగిన దాడి కౌశిక్‌రెడ్డి ఒక్కడి పనేనా, ఎవరి ప్రోత్సాహమైనా ఉందా? అనేది తెలియాలన్నారు.

### కౌశిక్‌రెడ్డిపై స్పీకర్‌కు ఫిర్యాదు

కరీంనగర్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనుమతి మేరకు తాను మాట్లాడుతుండగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అడ్డుకున్నారని ఎమ్మెల్యే సంజయ్ సోమవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అసభ్య పదజాలం ఉపయోగిస్తూ తనను తోసివేశారని, దాడికి యత్నించారని పేర్కొన్నారు. కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పెట్టుబడంటే తెలంగాణే

సీఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తోందన్నారు. "ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలో జరిగిన అభివృద్ధి పనులు తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టాయి. తొలి ఏడాదిలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది దావోస్ డబ్ల్యూఈఎఫ్‌లో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికారులు సీఎంకు ఆయా ప్రాజెక్టుల పురోగతిపై వివరణ ఇచ్చారు. 14 ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు వచ్చాయని తెలిపారు. దాదాపు 18 ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదిరాయని, వీటిలో 17 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని వివరించారు. పది ప్రాజెక్టులు వివిధ దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఏడు ప్రాజెక్టులు ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబుతో ఆయా కంపెనీల వారీగా పురోగతిని సీఎం చర్చించారు.

### విదేశాల్లో సుడిగాలి పర్యటనలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది.

## తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి, జనవరి 13 : 'రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగిమంటలు, పిండివంటల సమ్మేళనమే సరదాల సంక్రాంతి పండగ. ఈ సందర్భంగా భారతీయులందరికీ, ముఖ్యం తెలుగువారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు' అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. 'పండుగ కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ప్రజలకు ఈ పండుగపై ఉన్న మక్కువను ఇది తెలియజేస్తుంది. పల్లె సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు సుభిక్షంగా శోభిల్లాలి. తెలుగువారు ఎక్కడున్న ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా'నని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కిషన్‌రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు.. హాజరైన ప్రధాని

భోగి మంట వేశారు. ఈ సంబరాలకు ప్రధాని మోదీతో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా,పలువురు కేంద్రమంత్రులు,బీజేపీ ఎంపీలు, బీజేపీ సీనియర్ నేతలు హాజరయ్యారు. అంతకుముందు సినీ నటుడు చిరంజీవి,ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ నాగేశ్వరరావు,బ్యాడ్మింటన్ క్రీడాకారిని పీవీ సింధుతో కలిసి సంక్రాంతి వేడుకలకు ప్రధాని జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ గాయని సునీత గీతాలాపనతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు.



## త్రివేణి సంగమం

# భక్తజన సంద్రం

ఉండవచ్చు. ఈ నిర్మాణాల కోసం, ఇతరత్రా సౌకర్యాల కల్పన కోసం ఆ రాష్ట ప్రభుత్వం రూ.7వేల కోట్లు ఖర్చుచేసింది. భక్తులపై ఇంత వ్యయం చేస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి...వారివల్ల కనిష్ఠంగా రూ. రెండు లక్షల కోట్ల మేర ఆర్థిక వృద్ధి సమకూరనున్నదని అంచనా. 40 కోట్లమంది భక్తులు సగటున ఐదు వేలు చొప్పున ఖర్చుచేస్తే సమకూరే ఆర్థిక ప్రయోజనం ఇదీ. అదనంగా ఆహార పదార్థాలు, పానీయాల విక్రయాలద్వారా మరో రూ.20 వేల కోట్ల ఆదాయం ఖజానాకు చేరుతుందని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేసింది. యూపీ కనీసమాత్ర, వాస్తవ జీడీపీలో ఒక శాతం పెరుగుదలకు ఈ వృద్ధి దోహదపడుతుంది. దీనిపై యోగి ఆదిత్యనాథ్ స్పందిస్తూ.. 2019లో జరిపిన అర్ధ కుంభమేళాలో 24 కోట్లమంది భక్తులు పాల్గొనగా, రాష్ట్ర ఖజానాకు రూ. 1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరిందని తెలిపారు. ఇలా చూస్తే.. ఈసారి రూ. రెండు లక్షల కోట్లు తేలిగ్గా సమకూరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### విదేశీ భక్తుల హడావుడి

దాదాపు 13 అఖాడాలకు చెందిన వేలాది మంది సాధుసంతులు మహాకుంభమేళాలో పాలుపంచుకుంటున్నారు. విదేశాల నుంచి కూడా భక్తులు తరలివస్తున్నారు. పవిత్ర స్నానాలు ఆచరించడానికి త్రివేణి సంగమ తీరానికి అతి భారీ ఎత్తున చేరుకుంటున్న భక్తులు.. స్నానఘట్టాల వద్ద జరిగిన ఏర్పాట్ల పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంగమ తీరంలోని నందీద్వారం వద్ద నెలకొల్పిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల కటౌట్ల వద్ద సెల్ఫీలు తీసుకోవడానికి భక్తులు ఆసక్తి చూపుతున్నారు.

### 'విగ్రహం' చుట్టూ వివాదం..

మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్ విగ్రహం ఏర్పాటు వివాదానికి దారితీస్తోంది. విగ్రహం ఉన్నచోట శిబిరం ఏర్పాటుచేసి సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు ఆహారం, వసతిని భక్తులకు కల్పిస్తున్నారు. అయితే, తన పాలనాకాలంలో హిందూ, సనాతన వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిన ములాయం విగ్రహం ఇక్కడ పెట్టడం ఏమిటంటూ కొందరు భక్తులు, హిందూ సంస్థల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ముస్లిములకు అనుకూలంగా, ఆయోధ్య ఆలయ ఉద్యమానికి వ్యతిరేకంగా నాడు ములాయం నిలిచారని అఖిల భారతీయ అఖాడా పరిషత్ మహంత్ రవీంద్ర పూరీ తెలిపారు. కోట్లాదిమంది హిందూ భక్తులు భక్తిశ్రద్ధలతో స్నానాలు ఆచరించే స్థలంలో అలాంటి నేత విగ్రహం పెట్టడం సరైన చర్య కాదన్నారు. రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన ములాయం పట్ల తమకు రాజకీయంగా ఏ వ్యతిరేకతా లేదన్నారు.

# వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ



ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ జనవరి 13 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం కాశీనగరం అప్పారావు సర్కిల్ భోగి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు వర్గం పుల్లంపేట మండలం కొమ్మనవారిపల్లె యువత మినుకు.హరినాథ్, లేబాకు. షణ్ముఖ సుదీర్, లేబాకు. హేమచంద్ర, లేపాకు లక్ష్మీ లావణ్య, యువత ప్రపంచ దేశాలకు ఆదర్శంగా వృద్ధ మహిళలకు వారి చేతులు మీదుగా నూతన వస్త్రాలను చీరలను మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషములకు అందించి గొప్ప మానవత్వం చాటుకునున్నారు పూర్తి వివరాలు దాతలు తెలియపరచలేదు కుడి చేతితో చేసిన సహాయం ఎడమ చేతికి తెలియకూడదు అను నినాదం పైన నేడు వస్త్ర దానం చేస్తున్న ఆ రెండు కుటుంబాలకు ముక్కోటి దేవతల ఆశీస్సులు జీవిత కాలమంతయు ఉండాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరు ప్రత్యేక భోగి శుభాకాంక్షలు ద్వారా తెలిపారు దాతల ద్వారా రహస్యంగా వివరాలు సేకరించిన జీవనజ్యోతి ఆనంద నిలయం మేనేజర్ రఘురామయ్య భోగి సందర్భంగా నూతన వస్త్ర దాతలుగా నిలిచిన పుల్లంపేట మండలం కొమ్మనవారిపల్లె గ్రామస్తులు యువత మినుకు హరినాథ్, లేబాకు .షణ్ముఖ సుదీర్, లేబాకు. హేమచంద్ర, లేబాకు. లక్ష్మీ లావణ్య, యువత కొమ్మనవారిపల్లె గ్రామ వాస్తవ్యులు పుల్లంపేట మండలం అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ వారుగా రహస్యంగా తెలుసుకున్నారు యువత ప్రపంచ దేశాలకే ఆదర్శమని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం బృందం గొప్ప సన్మానం శాలువాతో సన్మానించి భోగి సంక్రాంతి కనుమ వంటకాల రుచుల పిండి వంటలను వారికి శుభాకాంక్షలు ద్వారా అందించారు ఇలాగే ఎవరైనా వస్త్ర దానం చేయదలచిన అన్నదానం చేయదలచిన క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆశ్రమం బృందం ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు 9703105755, 9030068619, 8501005384, 9440883354, 7893603901, 7386101853,

## సంక్రాంతి సందర్భంగా నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త చెప్పిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, జనవరి 13, వెల్దుర్తి. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాచర్ల నియోజకవర్గం పరిధిలోని యువతీ యువకులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం శుభవార్త తెలిపారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి లోని క్యాంపు కార్యాలయంలో ఆయన వివరాలను వెల్లడించారు. తిరుపతిలోని ప్రముఖ కంపెనీలలో మాచర్ల నియోజకవర్గం పరిధిలోని యువతి యువకులకు ఉపాధి కల్పించేందుకు చర్చలు జరిపామని అందుకు సంబంధిత కంపెనీ యువతకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, ఐటిఐ ప్లస్ అప్రెంటీస్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.12 వేలు నుండి రూ.22 వేలు వారి యొక్క ప్రతిభ ఆధారంగా వేతనాలు చెల్లించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. సుమారు 1000 మందికి ఉపాధి కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈనెల 15 తేదీ లోగా నిరుద్యోగ యువతీ యువకులు క్యూఆర్ కోడ్ ద్వారా గాని, వెబ్సైట్ (https://forms.gle/3eP2sZdw45mjcPsW6) లింకు ద్వారా గాని, దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ రహిత ప్రాంతంగా మాచర్ల నియోజకవర్గాన్ని తీర్చిదిద్దటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు.





## గుండ్లపాడు లో తోట చంద్రయ్య కి నివాళులర్పించిన ఎమ్మెల్యే జూలకంటి, కూటమి నాయకులు

జనసముద్రంన్యూస్, జనవరి 13, వెల్దుర్తి. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్య వర్ధంతి సందర్భంగా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజినేయులు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన గొప్ప దానగుణం కలిగిన యువత

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జనవరి 13 భోగి పండుగ సందర్భంగా భోగి శుభాకాంక్షలు గొప్ప దానగుణం కలిగిన పుల్లంపేట మండలం కొమ్మనవారిపల్లె యువత మినుక. హరినాథ్, లేబాకు. షణ్ముఖ సుదీర్, లేబాకు. హేమచంద్ర, లేబాకు. లక్ష్మీ లావణ్య, గొప్ప దానగుణంతో ఒక బహుత్తరమైన కార్యక్రమం వృద్ధులకు నూతన వస్త్రాలను అందించి జీవనజ్యోతి ఆనంద నిలయం సందర్శించి నూతన వస్త్రాలను అందరికీ అందించి అనంతరం జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించి గొప్ప శుభాకాంక్షలు తెలియజేశారు యువత హరినాథ్, షణ్ముఖ సుదీర్, హేమచంద్ర, లక్ష్మీ లావణ్య, ఉన్నతస్థాయి విద్యా వారికి వరించాలని ఉన్నత ఉద్యోగాలు వారిని వరించాలని ప్రపంచ స్థాయిలో అతి చిన్న వయసులో గొప్ప దానగుణం కలిగిన ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాలలోనూ ఇంత చిన్న వయసులో అంతటి దానగుణం కలిగిన వారిని కొమ్మనవారిపల్లె యువతను చూస్తున్నామని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు వస్త్రాలు నూతన వస్త్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ తెలిపారు.

# స్టీల్‌ప్లాంట్‌కు ద్రోహం చేసిన ముగ్గురు మోసగాళ్ళు భోగిమంట వేసి సిపిఎం నిరసన




జనసముద్రం న్యూస్, మద్దిల పాలెం,విశాఖపట్నం,జనవరి13విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మరోసారి నరంద్రమోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు ద్రోహం చేసి ముగ్గురు మోసగాళ్ళుగా చరిత్రలో నిలిచుండిపోయారని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి గంగారావు మండిపడ్డారు. భోగి మంటల సందర్భంగా మద్దిలపాలెం కళాభారతి రోడ్డులో సిపిఎం మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ, బాబూ, పవన్‌ల కోతి రూపంలో స్టీల్‌ప్లాంట్‌కు ద్రోహం చేసిన ముగ్గరు మోసగాళ్ళని వ్రాయించి నిరసన తెలియజేసి భోగిమంటలో వేసి దగ్ధం చేసారు.ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ మోడీ స్టీల్‌ప్లాంట్‌కోసం ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు. పైగా ఆర్సీలార్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు కావాల్సిన ఇనుప ఖనిజాన్ని పైపుల్కెను ద్వారా అందించడానికి సహకరిస్తామని చెప్పుకొచ్చారు. దానికి వెంటనే బాబూ, పవన్‌లు ధన్యవాదలు తెలియజేయడం దుర్మార్గం. మిట్టల్ స్టీల్‌ప్లాంట్ అదనంగా ఉద్యోగాలు కల్పించడంకోసం, విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధికోసం ఇక్కడ పెడుతున్నామని చెప్పడమంటే ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టడమే. ఉన్న స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయిస్తే మరో పదివేలమంది ఉద్యోగాలు వస్తాయి. ఇప్పటికే లక్ష కుటుంబాలకు ఉపాధి ఇస్తున్న స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయడానికి మిట్టల్ స్టీల్ వస్తుందన్నారు. చంద్రబాబునాయుడు నెల్లూరులో శ్రీసిటీ అంటున్నారు. అక్కడదెంకు పెట్టకూడదు. అక్కడ ఓడరేవుంది. రాయలసీమ వెనుకబడిన ప్రాంతం కడపలో ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాం. విశాఖలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ పెట్టడమంటే ప్రభుత్వస్టీల్‌ప్లాంట్‌ను నెమ్మదినెమ్మదిగా మిట్టల్‌కు అప్పగించేందుకు కుట్ర తప్ప ఇంకొకటికాదు. అలాగే ఉన్న ఉద్యోగులను, కార్మికులను బలవంతంగా తొలగించేందుకు బహిరంగంగానే చర్యలు తీసుకుంటున్నా బాబూ, పవన్‌లు ఏమాత్రం మాట్లాడటం లేదు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు పల్లెత్తుమాట మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కడాన్ని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే ఈ చర్యలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలి. కార్మికులకు, ఉద్యోగులకు జీతాలుచెల్లించాలి. వి.ఆర్.ఎస్‌ను విరమించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, పి.మణి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, జోన్ నాయకులు పి.వెంకటరావు, కుమారి, కుమార్‌మంగళం, త్రినాధ్, జి వి ఎన్ చలపతి, జీవి రమణ, అనపర్తి అప్పారావు, పీతల అప్పారావు తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## మేలుకో రైతన్న మేలుకో మనదేశంలో రైతన్నలు పండించే పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని ఢిల్లీ లో జగదీత్ సింగ్ దలైవాళ ఈరోజుకు 49 రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా నిలుద్దాం రండి రైతన్నల్లారా




జనసముద్రంన్యూస్, జనవరి 13, పల్నాడు జిల్లా నర్సరావుపేట.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము తేదీ.13.1.2025సోమవారం రోజున నరసరావుపేటలోని అవ్వారు భవన్ నారాయణ భవనంలో రైతు సంఘం సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం గురించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం వెంటనే కేంద్ర ప్రభుత్వం చేయాలని ఈరోజుకి 49 రోజులుగా జగదీత్ సింగ్ దలైవాళ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగతి మనం రోజు పత్రికల్లో టీవీల్లో చూస్తూ ఉన్నాం అయితే ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం ఆయన ఆరోగ్యం రోజురోజుకీ క్షీణించి పోతుండటం తో ఆయన ఏమైపోతాడో అనే ఆందోళన రైతుల్లో ప్రజల్లో కలుగుతుంది పొట్టి శ్రీరాములు గారు అప్పటి తమిళనాడు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ విడగొట్టాలని 56 రోజులు ఆమన్న దీక్ష చేసి ఆయన ఆమరుడైన సంగతి ప్రపంచానికి తెలిసిన విషయమే అయితే అదే విధంగా కొనసాగుతున్న ఈ రైతు దీక్ష చూస్తుంటే ఆందోళన కలుగుతుంది జగదీత్ సింగ్ దలైవాళ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా రేపు అనగా 14వ తేదీన మన పల్నాడు జిల్లా నర్సరావుపేట గాంధీ పార్కు వద్ద జరుగు సంఘీభావ దీక్షను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా సమితి నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ ముఖ్య అతిథులుగా ఈ సంఘీభావ దీక్షలో పాల్గొంటారు. వారితోపాటు సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి అప్పరాజ్ మారుతి వరప్రసాద్ తదితర రైతు కార్మిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొనెదరు. కావున మన కోసం జరిగే ఈ రైతు ఉద్యమంలో పల్నాడు జిల్లాలో ని రైతన్నలందరూ కదం తొక్కి ఈ సంఘీభావ దీక్షను జయప్రదం చేయాలని పేరుపేరునా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా సమితి నుండి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ బృందంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు భూదాల శ్రీనివాసరావు, ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, తదితరులు పాల్గొన్నారు .అభినందనలతో ఉలవలపూడి రాము ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి 9490017944 .



## వెల్దుర్తిలో సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి : ఎంపీడీవో ప్రసాద్ రావు

జనసముద్రంన్యూస్, జనవరి 13, వెల్దుర్తి.14.1.2025 అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లో నూతనంగా నిర్మించబోవు సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటున్నారని వెల్దుర్తి ఎంపీడీవో ప్రసాదరావు తెలియజేశారు. కావున మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో జయసుధ



రాయచోటి – జనసముద్రం న్యూస్ జనవరి,13

ఇంటి మహాలక్ష్మి అదృష్ట లక్ష్మి కూతురు పుట్టిన రోజు ఆశీర్వాదం కూతురుపై అందరి దీవెన ఉండాలని జీవితంలో పై స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ నాన్న జయరాం చిన్నారి కోరుకుంటున్నాను. దేవుడు మిమ్మల్ని సమృద్ధిగా ప్రేమ, శాంతి, ఆనందం మంచి ఆరోగ్యంతో ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తాడు.



## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసచారి ప్రత్యేక పూజలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల, జనవరి 13.స్థానిక పాత ఊరు వడ్డెర బజారులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కన్నెగంటి శ్రీనివాసచారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయానికి చేరుకున్న శ్రీనివాసాచారికి దేవస్థాన కమిటీ చైర్మన్ ఉప్పుతోళ్ల గోవిందరాజులు స్వాగతం పలికారు. అర్చకులు భరత్, రాఘవాచార్యులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్ఛ లతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాసచారినీ ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు దుశ్శాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పుతోళ్లగోవిందరాజు, కమిటీ సభ్యులు ఓరుగంటి చెన్నకేశవరావు, కొమర శ్రీనివాసరావు, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ జనసేన పార్టీ మరియు ఎన్డీఏ కూటమి సంక్రాంతి శుభాకాంక్షలు చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు జయరాం చిన్నారి

రాయచోటి – జనసముద్రం న్యూస్ జనవరి,13

మకర సంక్రమణం అనేది కేవలం ప్రకృతిలో జరిగే మార్పు మాత్రమే కాదు. మన జీవితంలో కూడా ప్రగతితో కూడిన మార్పు రావాలనే సందేశాన్ని సంక్రాంతి పండుగ మనకు ఇస్తుంది. యొక్క, బిడ్డల యొక్క బంగారు భవిష్యత్తు కోసం అడుగులు వేసేందుకు ఇది సరైన సమయం.అందుకే 5 ఏళ్ల రాతి యుగానికి ముగింపు పలుకుతూ...స్వర్ణయుగానికి నాంది పలికేలా ప్రజలంతా సంక్రాంతి సంకల్పం తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నా. కుటుంబ సభ్యులకు మరోసారి భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు.

## రచ్చమల్లపాడు గ్రామంలో నేడు జరుగనున్న జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ



జనసముద్రంన్యూస్, జనవరి 13, వెల్దుర్తి.

నేడు 14.1.2024 అనగా మంగళవారం ఉదయం"10:00 గంటలకి" వెల్దుర్తి మండలంలోని "రచ్చమల్లపాడు" గ్రామంలో "జనసేన పార్టీ జెండా" ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా బూసా రామాంజనేయులు, మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త మరియు పులి హరి ప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి, నక్షత్రపు ప్రసాద్ రావు మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి, మరియు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు పాల్గొనునన్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా జనసేన పార్టీ అభిమానులకు, శ్రేయోభిలాషులకు, జన సైనికులకు, వీర మహిళలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆహ్వానం పలకడమైనది. ప్రతి ఒక్కరూ ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమం వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య , వెల్దుర్తి మండల ఉపాధ్యక్షులు కల్లకుంట శ్రీను మరియు రచ్చమల్లపాడు గ్రామ అధ్యక్షులు దండే రాజు సారధ్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని వారిని స్ఫూర్తిగా తీసుకొని మన నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతి ఒక్కరిని పేరుపేరునా కోరుతున్నట్టు మాచర్ల జనసేన పార్టీ కార్యాలయం తెలిపింది.



## ఘనంగా ఓబీసీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 13. మాచర్ల పట్టణంలో ఓబీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంజర్ల ఆదిలక్ష్మి జన్మదిన వేడుకలను ఆమె ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. మొదటగా పలువురు మహిళలు గంజర్ల ఆదిలక్ష్మి చేత కేక్ కట్ చేయించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళ హక్కుల కోసం ,సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాల్లో ముందుంటూ అందరికీ తలలో నాలుకగా ఉండే మనస్తత్వం కలిగిన మంచి మనిషి ఆదిలక్ష్మి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, శ్రీనివాసు, తురక అంజమ్మ శివమ్మ కటకం రమణ, గాడిపత్రి శ్రీదేవి, తురక సీతమ్మ , శివలక్ష్మి, అమూల్య నాగమ్మ,పలువురు ఓబిసి మహిళలు పాల్గొన్నారు.

# భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేసిన. సి పి ఐ ఎం

దొనకొండ జనవరి13 జన సముద్రం: మండలంలోఈరోజు సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలను నిరసనగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దొనకొండ, వివిపురం,వబ్బాపురం ప్రాంతాలలో భోగి మంటలలో విద్యుత్ బిల్లులను దగ్ధం చేయటం జరిగింది. విద్యుత్ ఛార్జీలు పెంచమంటూనే సర్ చార్జీల పేరుతో వినియోగదారులపై విపరీతమైన బారాలను ఈ ప్రభుత్వ మోపుతున్నది. గత ప్రభుత్వం ప్రజల మీద విద్యుత్ ఛార్జీలు పెంచినప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీ బాదుడే బాదుడు పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. తాము అధికారంలోకి వస్తే స్మార్ట్ మేటర్లకు వ్యతిరేకమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హామీలు విస్మరించిది. ట్రూ ఆఫ్ వంటి వివిధ రూపాలలో ప్రజల మీద విద్యుత్ భారాలు మోపుతున్నారు. ఈ చార్జీల పెంపుదల గత ప్రభుత్వ నిర్ణయాలే కారణం అనటం ప్రజల్ని మభ్యపెట్టి చర్యలు. గత ప్రభుత్వం అనుసరించిన తప్పులు సరిచేసి ప్రజలకు మేలు చేయాల్సిన ప్రభుత్వం వాటిని అమలు చేస్తూ కుంటి సాకులు చెప్పటము. ఎప్పుడో వాడుకున్న విద్యుత్తుకు ఇప్పుడు చార్జీలు చెల్లించడం అనే ఈ సంస్కరణల పద్ధతిని గత ప్రభుత్వాన్ని ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఆదానితో ఉన్నటువంటి విద్యుత్తు ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకొని ప్రజలపై విద్యుత్తు బారాలు పడకుండా చూడాలి. రైతుల పంపు సెట్లకు, వ్యాపార దుకాణాలకు, ప్రభుత్వ ఆఫీసులకు, ఇళ్లకు బిగించబోయే స్మార్ట్ మీటర్లను వెంటనే రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, సిఐటియు మండల అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు, వి.వి పురం కార్యదర్శి కోలా కిరణ్ కుమార్, రాయన కోటేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి ఎర్రగుంట్ల ప్రభాకర్, పురుషోత్తం కాశయ్య, ఆదయ్య, మేళం సుధాకర్, రాచపూడి దావీదు తదితరులు పాల్గొన్నారు.




# పోటాపోటీగా' మనమూ పాడుదాం 'పాటల పోటీలు

## ప్రధమ బహుమతి సాధించిన దుర్గాప్రసాద్.




జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 13. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నకేశవ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో మనమూ పాడుదాం సినీ పాట పోటీలు ఆదివారం రాత్రి పోటా పోటీగా జరిగాయి. స్థానిక మానుకొండ కళ్యాణ మండపం ఆవరణలో 22వ తెలుగు రాష్ట్రస్థాయి సినీ పాటల పోటీలు లయన్స్ జిల్లా సంస్కృత శాఖా అధ్యక్షులు డాక్టర్ ఎం కమలహాసన్ రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పాటలకు తెలుగు రాష్ట్రల స్థాయిలో 40 మంది గాయని గాయకులు పాల్గొన్నారు. కొత్త, పాత సినిమాల పాటలు గాయని గాయకులు పాడి ప్రేక్షకులను ఉర్రూతలు ఊ గించారు. హైదరాబాద్ చెందిన కె దుర్గ ప్రసాద్ శంకరాభరణం చిత్రంలోని ఓంకారనాదాను అనే పాట పాడి మొదటి బహుమతి రూ6 వేలు సాధించారు, రెండు వ బహుమతి వైజాగ్ చెందిన శివరాజు మాతృదేవోభవ.. పాట పాడి రూ5 వేలు, మూడో బహుమతి విజయవాడకు చెందిన మాధవి గుడి వెనుక నా స్వామి పాట పాడి బహుమతులు పొందారు. కన్సిలేషన్ బహుమతి శివ బాబు ఎవరివో... నీవెవరివో, చిలకలూరిపేట రాజ్ కుమార్ తుంబుర నారద అనే పాట, కే రాజు నువ్వు లేక అనాథలం, తోట సుబ్బారావు పయనించే ఓ చిలుకా.. టి రామారావు మల్లెపూల మారనివి అనే పాటలు పాడి బహుమతులు పొందారు.న్యాయ నిర్ణీతలుగా రామారావు, ఉగ్గు నాగేశ్వరావు, బెల్లంకొండ భారతి, విశ్వేశ్వర రావు, ఎం అనురాధ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బచ్చు వెంకట సుబ్బారావు, ఫాస్ట్ రీజన్ చైర్మన్ డాక్టర్ ఎం రామచంద్ర రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, కొమర నాగేశ్వరావు, పాస్ట్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, వ్యాఖ్యాతగా పీవీ నరసరాజు, అల్లం వెంకటేశ్వర్ రెడ్డి వ్యవహరించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల సభ్యుల సంక్రాంతి సంబరాలు.



జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 13.

నిరంతరం సేవా కార్యక్రమంలో నిమగ్నం అయ్యే రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల సభ్యులందరూ కలిసి, స్వచ్ఛమైన తెలుగుతనం ఉట్టిపడేలా, పూర్తి సాంప్రదాయ రీతిలో ఘనంగా "సంక్రాంతి సంబరాల "కార్యక్రమాన్ని జరపటం జరిగింది. కార్యక్రమం సూర్యభగవానుడి పూజా కార్యక్రమంతో ప్రారంభమై, అందమైన రంగవల్లులు రుద్ది, గొబ్బెమ్మలతో అలంకరించి, రైతులను ఆత్మీయ సత్కారం, హరిదాసును గౌరవించే కార్యక్రమం చేయడం జరిగింది. బొమ్మల కొలువు, గంగిరెద్దు ఆటలు, గోమాత పూజలు, చిన్నపిల్లలకు భోగి పండ్ల మహోత్సవ కార్యక్రమం, పల్నాటి వైభవం ఉట్టిపడేలా కోడిపుంజుల పందాలు, గాలిపటాలను ఎగరవేసే కార్యక్రమం, బొంగరాలను ఆడే కార్యక్రమం, ఆహుతులు అందరికీ సంక్రాంతి పిండి వంటలు ఏర్పాటు చేయడం వంటి అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది . రోటరీ కుటుంబ సభ్యులు మరియు వారి యొక్క ఆత్మీయులతో కలిసి మధ్యాహ్నం సంప్రదాయమైన విందును ఏర్పాటు చేసి, చిన్నపిల్లలతో కలిసి, పెద్దవారు అందరూ హుషారుగా డాన్సులు వేయడం జరిగింది. సంక్రాంతి పండుగ సంబంధించినటువంటి విశేషాలను, సంప్రదాయాలను, తెలుగువారి గౌరవాలను గురించి ఇస్తాగోష్టి కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సభ్యులందరికీ ప్రత్యేకమైనటువంటి బహుమతులను డిస్టిక్ 3150 డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ ఇక్కుర్తి శంకర్, నా అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి అందించడం జరిగింది. క్లబ్ సెక్రటరీ, ప్రోగ్రాం కన్వీనర్ నిమ్మగడ్డ సురేఖ,కర్నాటిశ్రీనివాసరావు,పొలురి శ్రీనివాసరావు,గుండా నాగేశ్వరరావు, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి, సీనియర్ రొటేరియన్ డాక్టర్ ఎస్. మురహరరావు గార్లు రోటరీ మిత్రులకు, కుటుంబ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతే రాజు అనే నానుడి నిజం కావాలి అంటే ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందించాలి







చిట్వేల్ జనసముద్రం న్యూస్ జనవరి 13అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఒకప్పుడు సంక్రాంతి పండుగ వచ్చిందంటే పల్లెలలో ఎంతో చక్కటి వాతావరణం ధాన్యం పంట దిగుబడి భారీ స్థాయిలో వచ్చి అన్ని కుటుంబాలు కలకలలాడుతూ ఉండేవి ప్రస్తుత పరిస్థితి గమనించినట్లయితే రైతు కష్టాలు తీర్చే ప్రభుత్వాలు రావడం లేదు అన్ని రంగాలలో వారి కోరికలను తీర్చుకోవడానికి యూనియన్ సంఘాలు ఏర్పడి ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చి అనుకున్నది సాధించుకుంటూ ఉంటారు కానీ రైతు కు సంబంధించి ప్రభుత్వాలు పైన ఒత్తిడి తీసుకువచ్చే పరిస్థితి కనపడదు కారణం రైతులలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు ఉండటం వారికి లో ఐక్యత లేకపోవడం ఒకవేళ కొన్ని ప్రదేశాలలో రైతులు ధర్నాలు నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వాలు రైతుల పట్ల చిన్నచూపు చూడడం తప్ప రైతుల గురించి పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు ఎంత సాఫ్ట్వేర్ హార్డ్వేర్ డెవలప్ అయిన ఎంతమంది రోదసి యాత్రకు వెళ్లిన రైతు అనేవాడు లేకపోతే మానవ జీవితం ఎంత కష్టంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు కంప్యూటర్ల దగ్గర కూర్చుని కోట్లు సంపాదించిన అతనికి అవసరమైన ఆహారం కావాలి అంటే కచ్చితంగా రైతు పంట పండించాలి రైతు పంట పండించాలంటే భయపడే స్థితి పోయి రైతు వ్యవసాయం చేయడం పండగ లాంటి వాతావరణాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలి అన్ని రకాల పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి అవసరమైతే ప్రభుత్వాలే ఇన్సూరెన్స్ రైతులకు కట్టాలి రసాయనకి ఎరువులు కానీ క్రిమిసంహారక మందులు కానీ చౌక ధరల దుకాణం ద్వారా బియ్యం సరఫరా చేసినట్లు రైతులకు కూడా సరఫరా చేస్తే బాగుంటుందని కొంతమంది మేధావులు అభిప్రాయము అలాగే కచ్చితంగా వ్యవసాయ రంగ నిపుణులు ఆధ్వర్యంలో ప్రతి గ్రామములో కార్యక్రమాలను ప్రోత్సహించాలి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో ఉపయోగించే విధానాన్ని కూడా రైతులకు తెలియజేసేందుకు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలి మొత్తం మీద ఒకవేళ ప్రస్తుతం టైంలో రైతు పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర లేకపోవడం రైతులను ప్రభుత్వాలు ఏ స్థాయిలో దగా చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత ప్రభుత్వాలు కచ్చితంగా రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ను ఏర్పాటు చేసి అన్ని రకాలుగా రైతును ప్రోత్సహించి వ్యవసాయాన్ని పండగ లాంటి వాతావరణం తీసుకురాకపోతే భవిష్యత్తు అత్యంత ప్రమాదకరంగా తయారవుతుందని మేధావులు హెచ్చరిస్తున్నారు

# ఘనంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు



అనకొండ జనవరి 13 జన సముద్రం:మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లోశ్రీ ఆనందాశ్రమంలో ఘనంగా శ్రీ గోదాదేవి శ్రీ రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు ఉదయం 8 గంటల నుండి పంచామృత అభిషేకాలు సహస్రనామార్చనలు ఆశ్రమంలో వేంచేసియున్న దేవి దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు ఆశ్రమ ఉత్తర ద్వార పూజ 10 గంటల నుండి శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వాళ్లకు ప్రత్యేక అలంకారాలు ప్రత్యేక పూజలు చేసి అంగరంగ వైభవంగా కళ్యాణ ఉత్సవములు నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఉభయ దాతలు పెద్దనపాలెం గ్రామ వాస్తవ్యులు చిన్నబోయిన పాపయ్య సుజాత లక్ష్మి దండూరి చిన్న గురవయ్య కోటేశ్వరమ్మ దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు రేపు మకర సంక్రాంతి సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని శ్రీ భైరవానంద స్వామి తెలియజేశారు





# అక్షరభూమి""దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, జనవరి 13

పల్నాడు జిల్లా మాచర్ల గౌరవ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపి పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు , టీడీపి సీనియర్ నేత "యెనుముల కేశవరెడ్డి" అక్షరభూమి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కి పల్నాడుజిల్లా బ్యూరో ఇంచార్జ్ పగిడిపల్లి విజయ్ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రతిమను బహుకరించి... కేశవరెడ్డికి ని, దుర్గారావు ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బ్యూరో ఇంచార్జ్ బత్తుల రాంబాబు , మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్ కుందూరు శ్రీనివాసరెడ్డి, స్థానిక పాత్రికేయ మిత్ర బృందం ఉప్పలపాటి కళ్యాణ్ కుమార్, బొట్ల శ్రీనివాసరావు, రాజేష్, భాష, శివ పలువురు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు. గెలుపొందిన వారికి బహుమతులు

దొనకొండ జనవరి13 జన సముద్రం: మండల కేంద్రంలో అడ్డరోడ్డు సెంటర్లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల సంబరాలకు ఆహ్వానం తెలిపారు దొనకొండ స్థానిక అడ్డరోడ్డులో పాపులమ్మ బావి వద్ద వేంచేసియున్న విజయ ఆంజనేయ స్వామి దేవాలయం నందు 14వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించుచున్నారు గీతల ముగ్గులు మరియు చుక్కల ముగ్గులు గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కుట్టుమిషన్. రెండో బహుమతి గ్రైండర్. మూడో బహుమతి డ్రెస్సింగ్ టేబుల్. నాలుగో బహుమతి మిక్సీ. ఐదో బహుమతి కుక్కర్.

పోటీలో పాల్గొన్న దల్చినవారు ఎంట్రీ ఫీజు 50 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది పాల్గొనదల్చిన వారు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత పేరు నమోదు చేసుకుని తెలియజేశారుముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు మరియు స్టీల్ బిందె ఇవ్వబడును. సాయంత్రం నాలుగు గంటలకు యాంకర్ శ్రీమతి జ్యోతి గారిచే మహిళలకు ప్రశ్నలు జవాబుల కార్యక్రమం జరుగునుకావున ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని విజయాన్ని స్వామి వారి దేవాలయం నందు దొనకొండ అడ్రోడ్లో పాల్గొనవలసిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఆలయక అభివృద్ధి కమిటీ మరియు ధర్మకర్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలియజేశారు



# ""అక్షరభూమి""" దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 13.

అక్షర భూమి దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను టీడీపీ సీనియర్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాగంటి మల్లిఖార్జనరావుని శాలువాలతో పల్నాడు జిల్లా బ్యూరో ఇంచార్జ్ పగిడిపల్లి విజయ్, గుంటూరు జిల్లా ఇంచార్జ్ బత్తుల రాంబాబు, మాచర్ల ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, పాత్రికేయ మిత్ర బృందం ఉప్పలపాటి కళ్యాణ్ కుమార్, బొట్ల శ్రీనివాసరావు, రాజేష్ ఘనంగా సన్మానించారు.



# పేదవాడికి అందుబాటులో లేని నిత్యవసర సరుకుల ధరలు

చిట్వేలు జనసంద్రం న్యూస్ జనవరి 13 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నేడు చిట్వేలి మండలంలో గ్రామ గ్రామాన భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు ఒక విధంగా సంక్రాంతి పండగ వచ్చింది అంటే పేదవాడి నడ్డి విరిగినట్టేనని ప్రజలు చర్చించుకుంటున్నారు ఒకప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న కానుక పేరుతో పేదవారికి కొంచెం ఊరట కలిగించే వారని నేడు ఆ పరిస్థితి లేకపోవడం పేదవారికి అది ఇబ్బందికరంగా పరిమళించింది కారణం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి పండుగ జరుపుకోవాలని అంటే ఆ కుటుంబం దగ్గర పదివేల రూపాయలు పైచిలుకు ఖర్చు వస్తుంది ఏది ఏమైనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి పేదవారికి ముఖ్యంగా పండుగకు ఇంతకుముందు ఇస్తున్నట్లుగా తిరిగి ఆ పథకం కొనసాగించాలని పేద ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ముఖ్యంగా తూనికలు కొలతల శాఖ వారు సాధ్యమైనంత వరకు ధరలు అదుపు చేయడానికి ప్రయత్నించాలి ప్రభుత్వాలు ప్రత్యేక కార్యచరణ చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుచున్నారు



## మండల ఆర్యవైశ్య అధ్యక్షునిగా కాళ్ల హనుమంతరావు

దొనకొండ జనవరి 13 జన సముద్రం: మండలంలో ఆర్యవైశ్య సంఘం శనివారం రాత్రి స్థానిక శ్రీ పట్టాభిరాముల వారి దేవస్థానం నందు ఏర్పాటు చేసుకుని తదుపరి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా బైసాని వెంకట సుబ్రహ్మణ్య శేఖర్ బాబు. మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా కాళ్ల హనుమంతరావు ప్రధాన కార్యదర్శిగా అచ్యుత శివశంకర్ కోశాధికారిగా బచ్చు రాజశేఖర్ మరియు కొంతమందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం అధ్యక్షుడు హనుమంతరావు మాట్లాడుతూ మండలంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు గానీ ఆర్యవైశ్య కుటుంబాల సభ్యులకు కానీ ఎటువంటి సమస్యలు ఉన్న తన వంతు సహాయం చేస్తూ వారి సమస్యలను తొలగించేందుకు కృషి చేస్తానని సభా ముఖంగా తెలియజేశారు ఈ ఎన్నికకు ముఖ్య అతిథులుగా మునగ నాగరాజు కాళ్ల వెంకటేశ్వర్లు దర్శి కొత్త మసూద్ కురిచేడు సాయి తదితరులు పాల్గొన్నారు




## ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ సూచనలు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.12) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు ఊరికి వెళుతున్న నేపథ్యంలో చోరీలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశామని ఘట్కేసర్ ఇన్స్పెక్టర్ పరశురాం తెలిపారు.కాలనీలో కొత్త వ్యక్తులు,అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,విలువైన వస్తువులతో పాటు నగదును ఇంట్లో ఉంచకూడదన్నారు.ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.



## పౌర్ణమి సందర్భంగా సప్త మాతృకులకు మహా మంగళహారతి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 13 లక్కిరెడ్డిపల్లి మండలం దేవర చెరువ ు(దోచెరువు) దగ్గర సప్తమాతృకులకు మహా మంగళ హారతి నిర్వహించడం జరిగింది ప్రతి పౌర్ణానికి సప్తమాతృక నిలయమైన దేవర చెరువుకు గంగా పూజ, మహామంగళహారతి, సూర్యదేవర పూజ, నిర్వహించబడును ప్రతి పౌర్ణమికి ఇలాగే చేస్తామని బిజెపి కృష్ణయ్య తెలియజేశాడు కావున హిందూ బంధువులు,సనాతన హిందు భక్తులందరూ తర్వాత పౌర్ణమికి అందరూ దేవర చెరువుకు రావాలని అయినా కోరాడు, ఈ కార్యక్రమం లో బిజెపి కృష్ణయ్య, రమణ, తదితరులు పాల్గొన్నారు



## గుమలమ్మకుచ్చా తాండ లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- జి.కే.టీ ప్రీమియర్ లీగ్**

**- గోపాల్ నాయక్, సుధాకర్ రెడ్డి, మెగ్య నాయక్, టోర్నమెంట్ ప్రారంభించరు**

జనసముద్రం న్యూస్ చౌడాపూర్ మండలం జనవరి 13

చౌడాపూర్ మండల పరిధిలో మల్కాపూర్ గుమలమ్మకుచ్చా తాండలో సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా గోపాల్ నాయక్, సుధాకర్ రెడ్డి, మేఘ్య నాయక్, ఆధ్వర్యంలో క్రికెట్ టౌర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఆటలు ఆడడం వల్ల మానసిక ఒత్తిడి ఆరోగ్యం, నైతిక విలువలు అందరితో ఐక్యత సమానత్వం మెరుగుపడుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, మల్కాపూర్ మాజీ సర్పంచ్ తెరాస పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేగ్య నాయక్, ఏం.గోవర్ధన్, ఎం.చంద్రమౌళి, రుక్మా నాయక్, టీం కెప్టెన్, ఎస్.రాహుల్, ఎం.రాజు, కే.శ్రీనివాస్, డీలర్ రామకృష్ణారెడ్డి, సిహెచ్.రామాంజనేయులు, ఎస్.మోతిలాల్, ఎస్.శ్రీనివాస్, కే వెంకట్ నాయక్, ఎస్ రంగా నాయక్, ఎం గణేష్ పి రాహుల్, మరియు క్రీడాకారులు, తాండవాసులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నాడం జరిగింది.

## కౌశిక్ రెడ్డి కి కల్వకుంట్ల కుటుంబంపై ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల పై లేదు..ప్రణవ్.

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై దాడిని ఖండిస్తున్న.**

**- హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడు**

**- కౌశిక్ రెడ్డి తీరును కేటీఆర్,హరీష్ రావు సమర్థిస్తారా?**

**- ఇలాంటి గుండాయిజన్ని ప్రోత్సహిస్తుంది బిఆర్ఎస్ పార్టీ కాదా?**

**- కేటీఆర్,హరీష్ రావు మీ ఎమ్మెల్యేని మెంటల్ హాస్పిటల్ లో చేర్పించండి.**

**- నీయోజకవర్గ అభివృద్ధిపై నీకు సోయి లేదు.**

**- ఫిరాయింపులపై మాట్లాడే అర్హత లేదు.**

**- మొగోడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.పోటీ చేస్తే ఎవరి సత్తా ఎంటో తెలుస్తది.**




(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 13 హుజురాబాద్)

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు,పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.వారు మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు.సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికారం మదం ఇంకా తగ్గలేదని దమ్ముంటే హుజురాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు.ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో,గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు.ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని,చనిపోతా అంటే ఓట్లు వేసినా హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో హుజురాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు.నీయోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో,నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్ధిస్తుందా? అని ప్రశ్నించారు.హుజరాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని దానికి కట్టుబడి ఉన్నామని ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ అవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని,కౌశిక్ రెడ్డి కేటీఆర్,హరీష్ రావు కు డ్రైవర్ ఆ లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు.కేటీఆర్,హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు.బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ గురుకులాల్లోనే పిల్లలను చేర్పిద్దాం - బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 13కడెం : తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలను తీర్చిదిద్దుతున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నచ్చన్ ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల తో కలిసి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - 2025 కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో డైట్ చార్జీలను పెంచడంతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. సాంఘిక, గిరిజన, బిసి గురుకులాలలో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6నుండి 9తరగతి వరకు, సాంఘిక సంక్షేమ చాలా గౌలిదొడ్డి,అలుగునూరులో 9తరగతి సిఓఈ, అదేవిధంగా ఎస్ఓఈ ఖమ్మం, పరిగి,8వ తరగతిలో, రుక్మాపూర్ సైనిక్ స్కూల్,మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు గాను దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు ఆన్లైన్ లో అప్లై చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఫిబ్రవరి 1 అని అప్లై చేసుకునే విద్యార్థినీ,విద్యార్థులు మీ సేవ కేంద్రాలకు, ఆన్లైన్ సెంటర్లకు తమ వెంట కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, ఫోటో తప్పకుండ తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకుడు భూక్యా భిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ఉత్తమ పురస్కారం

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 13 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండకి చెందిన దనవత్ శివ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి పబ్లిక్ వెల్ఫర్ ఫౌండేషన్ ఢిల్లీ వారు ఫిబ్రవరి లొ ఢిల్లీ లొ జరిగే కార్యక్రమం లొ సౌత్ ఇండియా సేవ రత్న అవార్డు ఇచ్చి సన్మానం చేయడం జరుగుతుంది అని పబ్లిక్ వెల్ఫర్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్ నాథ్ తెలియజేశారు. ఇ అవార్డు ఉత్సహం తొ పాటు బాధ్యత పెంచింది.ఈ అవార్డు రావడానికి కారణం అయినా ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఉత్తమ సేవకు ఉత్తమ పురస్కారం

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 13 మెదక్ జిల్లా




చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తాండకి చెందిన దనవత్ శివ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి పబ్లిక్ వెల్ఫర్ ఫౌండేషన్ ఢిల్లీ వారు ఫిబ్రవరి లొ ఢిల్లీ లొ జరిగే కార్యక్రమం లొ సౌత్ ఇండియా సేవ రత్న అవార్డు ఇచ్చి సన్మానం చేయడం జరుగుతుంది అని పబ్లిక్ వెల్ఫర్ ఫౌండేషన్ అధ్యక్షులు %జుతీ% రాజేష్ నాథ్ తెలియజేశారు. ఇ అవార్డు ఉత్సహం తొ పాటు బాధ్యత పెరిగింది అన్నారు.



## జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ : జనవరి 13 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండలం కేంద్రంలోని ఆదివరహా దేవస్థానంలో రామగిరి మండలం సెంటినరికాలనీ వాస్తవ్యులు కదారా కళాధర్ రెడ్డి జాతీయ విద్యా రత్న అవార్డు గ్రహీతకు ఉద్యమకారుల ఫోరం సభ్యులు తెలంగాణ ఉద్యమ కళాకారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం మాట్లాడుతూ విద్యా రంగంలో తను సాధించి, మెడికల్ క్యాంపు పేదలకు, ఉచిత విద్య, మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు, కుల నిర్మూలన కోరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి ముందు ముందు ఇంకా మరెన్నో అవార్డులు రావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల అధ్యక్షులు మట్ట రాజయ్య, ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, సిహెచ్ ప్రతాపరెడ్డి, కల్లపేల్లి నర్సింగం, సామ్రాట్ టి రాజేశం, భూపల్లి మల్లేష్, అరందల ప్రకాష్, గుర్రాల చంద్రమౌళి, రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి కుట్టు మెషిన్ అందజేత

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 13 మెదక్ జిల్లా: వైష్ణవి మరియు భార్గవ్ సిబిటిహెచ్ ఫౌండేషన్ వారి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండా కి చెందిన ధరావత్ మౌనిక కు కుట్టు మెషిన్ అందజేశారు. సహకారం అందించిన వైష్ణవి, భార్గవ్ గారికి సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డి శివ, కన్వినర్ మోతిలాల్, లక్ష్మి, రాంచరణ్, స్వర్ణ పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ గోదా రంగనాథ కళ్యాణం

జనసముద్రం న్యూస్, జనవరి 13 దస్తురాబాద్ : దస్తురాబాద్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి, రేవోజీపేట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో సోమవారం శ్రీ గోదా రంగనాథల స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దస్తురాబాద్ లో స్వామివారికి కోట వేణు పట్టు వస్త్రాలను సమర్పించారు. అర్చకులు వంశీకృష్ణ ఆచార్యులు, కొండమాచార్యుల ఆధ్వర్యంలో గోదా రంగనాథ్ కళ్యాణాన్ని జరిపించి, ప్రత్యేక పూజలను చేశారు. కళ్యాణం యొక్క విశిష్టత భక్తులకు వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి బయలు నాటక పుస్తక ఆవిష్కరణ.

వెల్దండ,జనవరి,14(జనసముద్రం న్యూస్)

యావత్ ప్రపంచానికి జ్ఞాన బోధను కలిగించినటువంటి శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బయలు నాటకం వెల్దండ మండలం చేర్కూర్ గ్రామంలో సుమారు 6 దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారు. అందుకు భక్తులు వీరబ్రహ్మేంద్ర స్వామిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ఎంతో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అటువంటి వీరబ్రహ్మేంద్రస్వామి బయలు నాటక పుస్తక ఆవిష్కరణను సోమవారం చేర్కూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుక్స్ ముద్రణ దాత మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ బయలు నాటకము కుల మతాలకు అతీతంగా ప్రదర్శించే గొప్ప యజ్ఞం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి భక్త బృందం గోలి దశరథ్ రెడ్డి జాజాల రామచంద్రయ్య చెన్నారం వెంకటాచారి. కేశ మౌని భీమయ్యగౌడ్. వై రామచంద్రయ్య చెన్నారం సత్యం వీరబ్రహ్మం విజయేంద్ర చారి . చెన్నారం బిక్షపతి.చెన్నారం ప్రశాంత్ . కేశ మౌని రామచంద్రయ్య. అలీలుద్దీన్ లాలయ్య లవకుశ రమేష్ కృష్ణ బాలకృష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం న్యూస్





## మాజీ ఎంపీ మందా జగన్నాథం మృతి చాలా బాధాకరం

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్:అమనగల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతికి సంతాపం వ్యక్తం చేసిన.నాలుగు సార్లు లోక్ సభ సభ్యుడిగా,సామాజిక,తెలంగాణ ఉద్యమకారుడిగా మంద జగన్నాథం పోషించిన పాత్ర మరువలేనిదని,అని బిఆర్ఎస్ మన్సిపాలిటి అధ్యక్షుడు పత్యానాయక్. కోనియాడారుమందా జగన్నాథం మృతి మన ప్రాంతానికి తీరనిలోటు అని,వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ,వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో. వసుపుల సాయిలు, మాజీ సర్పంచ్ సోనా శీను నాయక్,యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండ%శీ% యాదయ్య, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దూరి ఆనంద్, రమేష్ నాయక్, జంతుక యాదయ్య, కాలే విక్రమ్, భయ్యా దేవేందర్, ఉమ్లా నాయక్,వరికుప్పల గణేష్, మహేష్ నేత, రామల మహేష్,తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## మెల్విన్ జోన్స్ పుట్టినరోజు వేడుకలు.

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సోమవారం. లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మేల్విన్ జోన్స్ గారి 146వ జన్మదినం సందర్భంగాఆయన సేవలను కొనియాడుతూ,ప్రపంచంలోనే అతి పెద్ద నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 220 దేశాలలో ఈ రోజు పేద ప్రజలకు పెద్ద మొత్తంలో సేవలందిస్తున్న ఏకైక సంస్థ. కావున ఆయన జన్మదినం పురస్కారించుకొని,లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ జరిపిన వేడుకలలో భాగంగా, సోమవారం.కురుమిద్ద. గ్రామంలో 75 మంది వృద్ధులకు వితంతు వులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది కురుమిద్ద గ్రామ సమాజ సేవకుడు పి. కృష్ణారెడ్డి.లయన్ బండెల రాంచంద్రారెడ్డి. సహకారంతో ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్. బండెల రాంచంద్రారెడ్డి జిల్లా చైర్మన్, లయన్ వి.సంపత్ కుమార్ మరియు కురుమిద్ద గ్రామానికి చెందిన పి.కృష్ణారెడ్డి,సిహెచ్.బాలరాజ్ లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## 29 వార్డ్ మందుల బజార్ లో మందుల కులం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 13 మహబూబాబాద్ పట్టణ కేంద్రం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మందుల బజార్లో మందుల యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ...ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా గా నిలిచిన వారికి..ప్రథమ బహుమతి కింద..పప్పు కుక్కర్ నుద్వితీయ బహుమతి కింద,చిన్న పప్పు కుక్కర్ నుతృతీయ బహుమతి కింద అట్ల పెంకనుబహుమతుల ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుకాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆరెంద్ర వెంకటేశ్వర్లు, టిపిసిసి ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాస్, యూట్యూబ్ స్టార్ ఆటో అంజి, కుల సంఘం నాయకులు, వాడపల్లి నాగేశ్వరరావు, వల్లెపు బాలకృష్ణ, యార్వ సత్యం, యూత్ నాయకులు, పెంద్ర కుమార్, వల్లెపు శ్రీను, సరికొండ సాయి, పెన్డ్రా అజయ్ వాడపల్లి సాయి, పెన్డ్రా అజయ్ కుమార్ పెన్డ్రా ఎల్లయ్య, పెంద్ర సంతోష్, పెంద్ర విజయ్, వివిధ మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో గల శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో సోమవారం రోజున నిర్వహించిన గోదాదేవి వేణుగోపాల స్వామి వార్ల కల్యాణ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి పాల్గొని స్వామి వార్ల ఆశీస్సులు పొందటం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్ మరియు బీబీనగర్ నాయకులు,గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొనటం జరిగింది.

# 27వ వార్డులో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**పాల్గొన్న 50 మంది విద్యార్థినీలు మహిళలు**

**సమాజ అభివృద్ధిలో మహిళలే ముందు వరుసలో ఉండాలి**

**సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి**

**ప్రథమ బహుమతి కే స్వప్న**

**ద్వితీయ బహుమతి కోడి స్వప్న**

**తృతీయ బహుమతి స్రవంతి**



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 13 మహాబుబాబాద్ పట్టణ కేంద్రం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నేడు 27వ వార్డు లోని పాత ఏకశిలా స్కూల్లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది50 మంది మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు. చక్కనైన ముగ్గులు వేసి సంప్రదాయాలను చాటారు అనంతరం సిపిఐ 27వ వార్డు కన్వీనర్ వెలుగు శ్రావణ్ అధ్యక్షతన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం అన్నారు ఈరోజు చదువుల్లో మహిళలదే అగ్రస్థానం అని కొనియాడారు సంప్రదాయాలను గౌరవించడంలో మహిళలే ముందు వరుసలో ఉంటున్నారు అని కొనియాడారు ఈ రోజున అన్ని రంగాల్లో మహిళలు ముందుంటున్నారని తెలిపారు మహిళల నైపుణ్యాన్ని వెలికితీయడానికే సిపిఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మరియు సంక్రాంతి ముగ్గుల పోటీలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా రెండు కన్సోలేషన్ బహుమతులు మరియు పార్టిసిపేట్ అందరికీ బహుమతులు అందించారుఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేందర్, దుగ్గి చంద్రయ్య, న్యాయ నిర్ణేతలు నూకల గీతారెడ్డి టీచర్, రాజకుమారి టీచర్ పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ మామిండ్ల సాంబలక్ష్మి వెలుగు శ్రవణ్ చిదిరాల జ్ఞానేశ్వర్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ మద్దినేని నర్సమ్మ జూలకంటి వేణు శ్రీనాథ్ హర్షవర్ధన్ గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ డి రమేష్ మంద శంకర్ మైస శ్రీనివాస్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో చేరికలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 13 మహబూబాబాద్ జిల్లాలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను నడిపిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న పార్టీలో ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు గోపన్న మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు ఈరోజు చేరడం జరిగింది. మితవాద రివిజనిస్టు రాజకీయాలను వ్యతిరేకిస్తూ రూపొందించిన ప్రతిఘటన పోరాటాలను పురోగమింప చేద్దామని. దున్నేవాడికే భూమి కావాలని ఈ దేశంలో భూమి భుక్తి విముక్తి కోసం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్ద చంద్రన్న నాయకత్వంలో సాగుతున్న ఉద్యమంలో చేరడం జరిగింది. దేశంలో అనేక అసమానతలు, దోపిడీ దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి. ఈ చేరిక సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ అన్న మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని ఈ ప్రజా ఉద్యమాలలో విప్లవకారులు అనేక త్యాగాలు చేశారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో పది లక్షల ఎకరాలకు పైగా పార్టీ నాయకత్వంలో పోడు భూములు కొట్టించి ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర పార్టీకి ఉన్నదని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో నిర్మించిన ప్రజా ఉద్యమంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తమ వంతు పాత్రను పోషిస్తున్నారని రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ పెద్ద ఎత్తున



ప్రజా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అశోక్ అన్న అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాపరెడ్డి. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్. జిల్లా నాయకులు డి ఉపేందర్. ఆలకుంట్ల సాయిలు. బిక్షపతి. దొడ్ల రాజు. భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో రాణిస్తున్న నారీమణులు

**-బట్టుపల్లి అనూరాధ**

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరిలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బహర్ పేటలో అమరజీవి కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్,ఉదయగిరి శ్రీనివాస్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ బట్టుపల్లి శ్రీనివాస్ పేద ప్రజల సమస్యలపై రేషన్ కార్డుల కోసం,పెన్షన్లు,ఇంటి స్థలాలు కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి.కామ్రేడ్ ఉదయగిరి శ్రీనివాస్ ఐలు నాయకునిగా అనేక సమస్యలపై పోరాటం చేశారని అన్నారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ఉన్నత స్థానాలను చేరుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలంతా సంఘటితమై ఐక్యంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా ఉదయగిరి సుజాత,దండు ధనలక్ష్మి విచ్చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వారాష్ట కమిటీ సభ్యురాలు కల్లూరి నాగమణి, ద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు



గంధ మల్ల బాలమణి,పట్టణ నాయకురాలు అంబటి లలిత ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి సాధించిన బండారు యాదమ్మ, ద్వితీయ బహుమతి ఆడపు చందన, తృతీయ బహుమతి దండు రేవతి సాధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాహర్ పేట కాలనీవాసులు జయశ్రీ, భావన,కల్పన,రామలక్ష్మి ,రాణి, సంధ్య,నీరజ, సురభి, అనురాధ, ఆకాంక్ష, అభిజ్ఞ,దీక్షిత,హారిక,లలిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

**బిళ్ళ కంటి సూర్యం సిపిఐ ఎంఎల్- మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి**

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 13 మహబూబాబాద్ జిల్లా జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఈరోజు బయ్యారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ముసాయిదా ప్రతులను దగ్ధం చేయడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండుసార్లు కేంద్రంలో అధికారంలో వచ్చిన తరువాత బిజెపి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిఫారసును అమలు చేసి దేశంలో రైతులను బలోపేతం చేయడానికి వ్యవసాయ పంటలపై పెట్టిన పెట్టుబడులపై అదనంగా 50% కలిపి ధరని నిర్ణయించి 2022 నాటికి దేశ రైతాంగాన్ని ఆనాటి ఆదాయాన్ని రెండింతలు చేస్తామని ప్రకటించారు అనధి కాలంలోనే రైతు వ్యతిరేక వ్యవసాయక చట్టాలు తీసుకురావడం జరిగిందని ఆ చట్టాల నిరసిస్తూ దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఒక వేదిక పైకి వచ్చి సంయుక్త కిసాన్ మోర్చా(షేకం) సంఘాన్ని ఏర్పాటు చేసుకొని ఢిల్లీ నడిబొడ్డున 13 నెలల పాటు పెద్ద ఎత్తున రైతు ఉద్యమం నిర్వహిస్తే ఈ ఉద్యమానికి తలగ్గిన కేంద్ర ప్రభుత్వం సాక్షాత్తు మోడీ క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నారని అన్నారు ఇప్పుడు మళ్లీ అదే పాత చట్టాలకు రూపం మార్చి అమలు చేయడం కోసం నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకురావడం కోసం ముసాయిదా బిల్లును ప్రవేశ పెట్టడం దాంట్లో భాగమేనని అన్నారు. నూతనంగా తీసుకొస్తున్న




జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయి ధనం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేస్తామని హెచ్చరించారు అలానే ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు జక్కుల యాకయ్య పూజా లచ్చయ్య బయ్యారం టౌన్ నాయకులు బాతుల ధనంజయ జల్లి వెంకన్న-మేకపోతుల శ్రీను ముసిగింపుల రాముడు నరసింహారావు కట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు

**రాజకీయాల్లో హుందాగా ఉండాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే పై దాడి హేయనీయమైన చర్య**

**దాడిని ఖండించిన హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 13 )

సహచర జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అని హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు.ఈ మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు,ఎమ్మెల్యేల పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు,వాడిన పదజాలం సరిగా లేదని ప్రజా సమస్యల పట్ల నిర్వహిస్తున్న సభలో గందరగోళం సృష్టించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందకుండా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి,మండల అధ్యక్షుడు కిరణ్,హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్,మహిళా అధ్యక్షురాలు పుష్పలత,మండల అధ్యక్షురాలు లావణ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి,డైరెక్టర్ కిరణ్ రెడ్డి,సదానందం,తిరుపతి,బాబు,నరేష్ మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షుడు అఫ్సర్,సీనియర్ నాయకులు బాబు,నరేష్,కిరణ్ రెడ్డి,పోషయ్య, నరసింహ రెడ్డి,చాంద్ పాషా,




ఖాలిద్, ఉప్పు శ్రీను, కొక్కుల రవిందర్, అలీం మల్లిక,అనిల్,వినోద్, సాంబయ్య, ఐలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

మంగళవారం14,జనవరి,2025

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

## - గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం బోనగిరి పట్టణ కేంద్రంలోని హనుమాన్ వాడలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతుల ప్రధానోత్సవ సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ, దిశా చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని గంటలో నిమిషానికి 12 మంది మహిళల మీద దాడులు దౌర్జన్యాలు వేధింపులు జరుగుతున్న అనేకమంది గృహింసకు లోనవుతున్న బయటికి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై జరుగుతున్న హింస దాడులు ఆగడం లేదని వారు అన్నారు. పేరుకే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి తప్ప వాటి అమలు విషయంలో చిన్నచూపుతో ఉన్నారని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ కో కన్వీనర్ కొలుపుల సహన మాట్లాడుతూ ప్రతి మహిళ, విద్యార్థులు రాజ్యాంగపరంగా మహిళలకుఉన్నహక్కులను,చట్టాలనుతెలుసుకోవాలన్నారు . సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు ఇతర విషయాలపైఅప్రమత్తంగా ఉండాలన్నారు.

చదువుతోపాటుస్వీయరక్షణకోసంకరాటేనేర్చుకోవాలన్నారు . పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని కోరారు. వీరితోపాటు ప్రజాసంఘాల పట్టణ నాయకులు బర్ల వెంకటేశం, డివైఎఫ్ఐ మాజీ జిల్లా కమిటీ సభ్యులు ఆరే విజయ్, నాయకులు అజయ్, నిర్వాహకులు కొలుపుల శ్రీనిజ, నిఖిలేశ్వర్, నాగేశ్వరీ, సిందూజ మహిళలు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయ హుండీ చోరీ చేసిన దొంగలు అరెస్ట్

- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు...
- 24 గంటల్లోనే నగదు ఆభరణాలు రికవరీ...
- కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్...



మెదక్ జిల్లా ప్రతినిధి ,
జనవరి 13 ( జనసముద్రం న్యూస్):

మండల కేంద్రం కొల్చారం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీని శుక్రవారం రాత్రి చోరీ చేసిన దొంగలను చాకచక్యంగా 24 గంటల్లోనే పోలీసులు దొంగలను పట్టుకున్నారు. సోమవారం నాడు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన దూదేకుల అప్సర్, మరియు మెదక్ పట్టణంలోని కుమ్మరి గడ్డకు చెందిన గోవిందు గారి ప్రవీణ్ లను ఫింగర్ ప్రింట్ ఆధారంగా చాకచక్యంతో పట్టుకొని స్టేషన్ కు తరలించారు. వారిని విచారించగా ఉండిని చోరీ చేసి మరియు బంగార ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు ఒప్పుకొనగా కేసునమోదుచేసి మెదక్ కోర్టుకు రిమాండ్ పంపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కాగా హుండీలోని నగదు పది వేలు, ముక్కుపుడకను రికవరీ చేసుకున్నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకొనుటకు శ్రమించిన శేఖర్,మహేష్, డానియల్ లను ఎస్సై అభినందించారు. మండల పరిధిలోని ఆలయాల వద్ద సీసీ కెమెరాలు కచ్చితంగా అమర్చుకోవాలని ఆయన సూచించారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## -రోడ్డు కిందికి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్



జనసముద్రం న్యూస్ కోహెడ
జనవరి 13: (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ శివారులో సోమవారం ఆర్టిసి బస్సు త్రుటిలో ప్రమాదం నుండి బయటపడడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

పండుగ పూట జరిగిన ఈ ప్రమాద వివరాలు ఎలా ఉన్నాయి. సిద్దిపేట నుండి హనుమకొండ కి వెళుతున్న ఆర్టీసీ బస్ ఎదురుగా వచ్చిన లారీని తప్పించబోయి రోడ్డు కిందకి దూసుకెళ్లి పక్కకి ఒరిగిపోయింది. వెంటనే అప్రమత్తమై డ్రైవర్ బ్రేక్ వెయ్యడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 70 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతోనే ప్రమాదం నుండి బయటపడ్డామని ప్రయాణికులు తెలిపారు. సిద్దిపేట – ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పనులు జరుగుతుండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.జాతీయ రహదారి పనులు నత్త నడకన కొనసాగతం పట్ల ప్రయాణికులు వాహనదారులు అసహనం వ్యక్తం ఈ మార్గంలో సంవత్సరకాలంగా పనులు కొనసాగడం, ఇంకా పూర్తి కాకపోవడం అధికారులు పట్టించుకోవడంలేదని, ప్రజా ప్రతినిధులుగా సహితం కాంట్రాక్టర్ పై ఒత్తిడి తేవడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. నిర్మాణ పనుల వల్ల అక్కడక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కోహెడ మండలం బస్వాపూర్ బ్రిడ్జి వద్ద పనులు కాకపోవడంతో వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా సోమవారం రోజున బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వన్ వే చేశారు. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన ఆర్టీసీ బస్సు రోడ్డు కిందికి దూసుకెళ్లింది. స్థానికులు గమనించి ప్రయాణికుల్ని బయటికి లాగి రక్షించారు.కనీసం రోడ్డుకిరువైపులా ప్రమాద సూచికలు ఏర్పాటుచేయకుండానే పనులు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ మార్గంలోని రహదారి పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

# అంగ-రంగ వైభవంగా గోదాదేవి-రంగనాయక స్వామి కళ్యాణం



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి. 12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా సోమవారం నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోదాదేవి-రంగనాయక స్వామి కళ్యాణం అంగ-రంగ వైభవంగా లోక కల్యానార్థమై జరుపబడింది. ఆలయ ఆవరణలో గల కళ్యాణ మండపాన్ని సర్వాంగ సుందరంగాఅలంకరింపజేసి,స్వామిఅమ్మవార్లమూర్తులను ఆ దిప్టింపజేశారు.వేద బ్రాహ్మణులు మంత్రాచార్యులు చేస్తుండగా,భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య స్వామి వారి కళ్యాణం జరుపబడింది.స్వామి కల్యాణోత్సవంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి శ్రీనివాస్,వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి,ఆలయ కమిటీ చైర్మన్ అంకం వినోద్‌తోపాటుసీతశ్రీరాములు,తడకవెంకటేష్,రమేష్, ంఅంక మురళి,మాజీ వైస్ ఎంపిపి పాక వెంకటేష్ యాదవ్,ఆలయకమిటీ,భజనమండల్లప్రతినిధులు,భక్తజను లు అధికంగా పాల్గొన్నారు.అనంతరం కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 12
,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్ వద్ద ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం రోజున ముగ్గులపోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మందకిరణ్,లోక్దాస్ పవన్ పాల్గొని మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా అరుణ పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.మొదటి బహుమతిగాఎండి.సోనీ,రెండోబహుమతి భాగ్యలక్ష్మి, మూడో బహుమతి సరిత లు గెలుపొందారు.కిరణ్ పవన్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ,దిశా చట్టాలను పకడ్బందీగా అమలు అయ్యే విధంగా చూడాలని గంటలో నిమిషానికి 12 మందిమహిళలమీద దాడులు,దౌర్జన్యాలు,వేధింపులు జరుగుతున్న అనేకమంది గృహింసకు లోనవుతున్న బయటికిరావడంలేదనివారుఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న, మహిళలపై జరుగుతున్న హింస దాడులు ఆగడం లేదని వారు అన్నారు.

పేరుకే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి తప్ప,వాటి అమలు విషయంలో చిన్నచూపుతో ఉన్నారని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ,సిఐటియు క్లస్టర్ కార్యదర్శి కందాడ దేవేందర్‌రెడ్డి,బండారుశ్రీరాములు,లోకదాశ్రీధర్,బం డారుభగత్,లోకదాస్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదా రంగనాధుల కళ్యాణోత్సవం





జనసముద్రం న్యూస్ కోహెడ
జనవరి 13 (కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి మరియు శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి హరిహర క్షేత్రం లో సోమవారంరోజునగోదాదేవిరంగనాథలకళ్యాణోత్సవం అర్చక నిర్వహకులు డా.కోహెడ ప్రసాదరావు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా వైభవంగాను నిర్వహించారు . ప్రతి సంవత్సరం ధనుర్మాసము ప్రారంభం నుండి ఆలయములో కలశస్థాపన చేసి తిరుప్పావై పాశుర పఠనం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాల్ని డిసెంబర్ 16న ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నిత్యం వేకువజామనే పూజా కార్యక్రమాలతో నెల రోజులపాటు స్వామి వారి ఆలయంలో తిరుప్పావై పాశుర పారాయణము జరిపిన తర్వాత భోగి పండుగ రోజు గోదాదేవి రంగనాథల కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీ లో భాగంగా ఈరోజు శ్రీ గోదా రంగనాదుల కళ్యాణం నిర్వహించామని తెలిపారు.

దీనిలో భాగంగాసోమవారం భోగి పండుగ పురస్కరించుకొని స్వామివారి ఆలయంలో శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం ఉత్సవాన్ని వైభవంగా, కన్నుల పండుగ ను నిర్వహించగా భక్తజనంతో గోదారంగనాదులనామస్మరణతోపులకించిపోయారు. వివాహము కానీ అమ్మాయిలు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొంటే సంవత్సరములుగా చక్కటి వరుడు లభించి త్వరగా వివాహం జరిగి తీరుతుందని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే సంతానం లేని వారికి సంతాన సౌఖ్యము, విద్యా వ్యాపారాలలో అభివృద్ధి వంటి అనేక కోరికలను తీర్చే ఇలవేల్పుగా ఈ గోదా రంగనాథలను కొలవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. సోమవారం జరిగే శ్రీ గోదా రంగనాథ కళ్యాణం ఉత్సవంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అర్చకులతోపాటు తాము నిత్యం ఇంట్లో పూజించిన గోదా రంగనాయకుల ప్రతిమ విగ్రహాలకు కళ్యాణోత్సవాన్ని జరిపించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంద్రసేనారెడ్డి, పేర్యాల చొక్కా రావు, ప్రభాకర్ రెడ్డి, గొట్లమిట్ట మాజీ సర్పంచ్ చంద్రయ్య లతోపాటు అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణం

## -పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి. 12)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధి యంనంపేట్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి భూదేవి నీలా సమేత శ్రీ గోదారంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి దంపతులు.కన్నుల పండుగ జరిగినఈమహోత్సవంలో60 జంటలు కళ్యాణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ 200 ఏళ్ల చరిత్ర గలిగిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు దేవాలయం అభివృద్ధి కొరకు కృషి చేశానని,ఈరోజు ఈ కళ్యాణంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నర్రి మంజుల శ్రీశైలం,డైరెక్టర్లు నల్లరాళ్ల లతా సత్యనారాయణ రెడ్డి,పోలగోనిశ్రీకాంత్‌గౌడ్,పత్యపు పోశెట్టి,నునావత్ నాగార్జున,పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి,ఆలయ మాజీ చైర్మన్ పోలగోని రాజేష్ గౌడ్,మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్,ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు,నాయకులు అధికసంఖ్యలోపాల్గొనికళ్యాణములు తిలకించినారు. అనంతరంఅన్నవితరణకార్యక్రమంనిర్వహించినారు.

# నేలకు జారిన ఇంద్రధనస్సు అత్యద్భుతంగా తీర్చిదిద్దిన రాఘవేంద్ర ట్రస్ట్

- ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ఎలా ఉన్నా ప్రతి వాడలు రంగుల హరివిల్లులా మారాయి అంటున్న పట్టణ ప్రజలు
- ముందస్తుగా మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన
- జన్నారం మండల తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జనవరి 13

జన్నారం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పొనకల్ పట్టణంలో 9 వాడలలో రాఘవేంద్ర ట్రస్ట్ నిర్వహించిన ముగ్గుల పోటీలు పట్టణ ఆడబిడ్డలకు ఎంతో అత్యుత్సాహం నింపింది. పోటీ అనేది ఎలా ఉన్నా ప్రతి వాడ రంగు రంగు ముగ్గులతో ఇంద్రధనస్సు నేల జారినట్టుగా తప్పించింది, అంటూ పట్టణ ప్రజలు అంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరి ఎన్నో నిర్వహించాలని పట్టణాల ఆడ బిడ్డలు కోరుతున్నారు.

జన్నారం మండలం పొనకల్ గ్రామంలో రాఘవేంద్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఎర్ర చంద్రశేఖర్ అధ్యక్షతన ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా జరిగాయి. సోమవారం రోజు పొనకల్ పట్టణంలోని తొమ్మిది సెంటర్లలో రాంనగర్, అక్క పెల్లి గూడా, శ్రీలంక కాలనీ, రాఘవేంద్ర కరిమల కళాశాల, రాఘవేంద్ర సినిమా థియేటర్, పొనకల్, గాంధీనగర్, జువ్విగూడా, వినాయక నగర్ లలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో 500 ల మంది ఆడబిడ్డలు బహుమతి లు ఇవ్వడం జరిగింది.పొనకల్ గ్రామ పంచాయతీ లో నీ 10వార్డు లలో 10జగలలో వహించిన పోటీలలో ఇందులో ప్రతి వాడకు ప్రథమ, ద్వితీయ, తృతీయ 30 స్పెషల్ ప్రైజెస్ ఇవ్వడం జరిగింది. ఈ పోటీలను వీక్షించేందుకు గ్రామ ప్రజలు నాయకులు మరియు అడ పర్చులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ప్రజలు రాఘవేంద్ర ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమం గురించి లిరాఘవేంద్ర ట్రస్ట్ అధినేత ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు ముందస్తుగా తెలుపుతూ ఆడబిడ్డలకు మండల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి చారిటీ గాని పండుగ సందర్భాలలో ముందుండి నా వంతు సహాయ సహకారాలు చేస్తూ సేవ చేస్తానని తెలియజేశారు .

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



జనసముద్రం న్యూస్
ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 13

జన్నారం మండలం పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంచిర్యాల నుండి నిర్మల్ వైపు వెళ్తున్న ఆటో నెంబర్ టీఎస్02 యుఏ 6769 వెళుతుండగా, వెనుక భాగం నుండి నిర్మల్ డిపోకి చెందిన బస్సు నెంబర్ టీజీ19 జెడ్ 0053 అదే వైపుగా వెళ్తున్న ఆటోని వెనుకాల నుండి డీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. బస్సు అతివేగమే కారణమని పేర్కొన్నారు. బస్సు ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న ప్రయాణికులను గాయాలయ్యాయి. గాయాలైన వారు లక్సెట్టిపేట్ మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన వాసులుగా గుర్తించారు.

గాయాలైనవారినివేనువెంటనేఆసుపత్రికితరలించారు .

# ఇల్లు దగ్ధమై మూడు రోజులు గడుస్తున్నా నిర్లక్ష్యం నీడలో అధికారులు

## - కొల్చారం భాజపా మండల అధ్యక్షులు పంతులు హరీష్

మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 13
(జన సముద్రం న్యూస్ ):-
సోమవారం కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో నిరుపేద రైతు కుటుంబమైన నగరం నవాజ్ ఇల్లు ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్ తో తగిలిపోవడం జరిగింది సుమారు రెండు లక్ష వరకు ఆస్థి నష్టం జరిగింది. మూడు రోజులు గడుస్తున్న అయిన ఇప్పటివరకు ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కుడా అక్కడికి వెళ్లకుండా పంచనామ చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఇట్టి విషయం భారతీయ జనతా పార్టీ విషయం దృష్టిలోకి రాగా మండల శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ పరామర్శించడం, తన వంతుగా



ఆర్థిక సాయం చేయడం జరిగింది. వారికి వెంటనే ఇళ్ళు మంజూరు చేసి వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి అని , స్పందించని అధికారుల మీద చర్య తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ కొల్చారం మండల శాఖ డిమాండ్ చేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో సంగాయి పేట బూత్ అధ్యక్షులు ఆంజనేయులు,బీజేపీ పార్టీనాయకులు,లింగం, గంగరాజ్,సాయి,శ్రీశైలం,వెంకట్,సాయి బాబా గౌడ్,పూల్ సింగ్, రమేష్, వెంకటయ్య బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రీబుల్ ఆర్ రోడ్డుకు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేం...?

## ముక్తకంఠంతో రైతు ఐక్య కార్యాచరణ సమితి పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా
జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి-
త్రిబుల్ ఆర్ రోడ్ తెలంగాణ రాష్ట్రంలోనే నిర్మించబడుతున్న ఒక ప్రతిష్టాత్మకంగా రహదారి ఈ ప్రాజెక్టు రాష్ట్ర మొత్తము అభివృద్ధికి మైలురాయిగా నిలువవనున్నది. ఉత్తర భాగం దక్షిణ భాగం పేరిట భారత జాతీయ మాల యోజన పథకం కింద 347 కిలోమీటర్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ కోసం రెండు విభాగాలుగా విభజించి ఉత్తర, దక్షణ భాగాలు చేశారు. ఉత్తర భాగం మొదటి దశ పూర్తి చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టెండర్ ప్రక్రియ మొదలు ప్రారంభించింది.
యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తర భాగంలోని భువనగిరి, రాయగిరి, పెంచికలపాడు, బాలంపల్లి, తుక్కాపురం, గౌస్ నగర్, మాధవ నగర్, బస్వాపురం, ఎర్రంబెల్లి, దాతర్ పల్లి, పైల్వాన్ పురం గ్రామాల నుండి రైతుల భూములను కోసం ప్రతిపాదనలో పంపింది. ఇప్పటికే ఆయా గ్రామాల రైతుల సన్నకారు రైతులు చిన్న రైతులు తమ భూములను తరతరాల నుండి భూమిని నమ్ముకొని బతుకుతున్న పేద రైతుల భూముల నుండి ఇప్పటికే బైపాస్ రోడ్డు హై టెన్షన్ లైన్స్, కాళేశ్వరం ప్రాజెక్ట్ భూములు పోగొట్టుకున్నారు.






రైతు సమావేశంలో మాట్లాడుతున్నా రైతు నాయకుడు తంగళ్ళపల్లి రవికుమార్

మరొకసారి త్రిబుల్ ఆర్ పేరిట విలువైన భూములను ప్రభుత్వము త్రిబుల్ ఆర్ పేరిట తీసుకుంటే మా కుటుంబాలు వీధిన పడడం ఖాయమని రైతులు ముక్తకంఠంలో మా భూములను వదులుకునేది లేదని కరాకండిగా తేల్చి చెప్పారు. అందులో భాగంగా వివిధ గ్రామాల రైతుల సమన్వయ సమితి ఆధ్వర్యంలో రాయిగిరిలోని స్థానిక బసవలింగ ఫంక్షన్ హాల్లో రైతుల సమావేశం నిర్వహించి భూములు వదులుకోబోమని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా రైతు తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్ కు మా భూములు ఇవ్వలేమని తేల్చి చెప్పారు. త్రిబుల్ ఆర్ రోడ్డుకు అలైన్మెంట్ మొదటి అలైన్మెంట్ మార్చి రెండో అలైన్మెంట్ ప్రకటించారని, తిరిగి మూడవ అలైన్మెంట్ ఎందుకు తీసుకొచ్చారని, గతంలో అలైన్మెంట్ మార్చాలని భువనగిరి మున్సిపాలిటీలో కూడా తీర్మానం చేసినట్లు అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా అన్ని రాజకీయ పార్టీలు అలైన్మెంట్ మార్పు కు హామీ ఇచ్చాయని అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మరో పోరాటానికి కార్యాచరణ చేపడతామని ఆయన అన్నారు. ఈ ప్రాంత రైతులు త్రిబుల్ ఆర్ రోడ్డుకు భూములు పై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లడం కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెర్ల యాదగిరి, అనిశెట్టి పాండు, పసుపునూరి నాగభూషణం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే వేదికపై 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు

## దుద్దేనపల్లిలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి /
/జనవరి 13 సైదాపూర్)
సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో జనవరి 12,ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010 సంవత్సరానికి చెందిన పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంతో ఒకే వేదికపై 15 సంవత్సరాల తర్వాత స్నేహితులందరూ కలిసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర చాలా కీలక ఆటపాటలు చిలిపి చేష్టలు ఇలా ఏదైనా గాని మనం వెన్నంటే ఉండి నేనున్నానంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం మాత్రమే. ప్రతి ఒక్కరి జీవితంలోస్నేహితులపాత్ర కీలకమని, ఆనందముగా తలుచుకుంటూ ఒకసారి వయసు మరిచిపోయి దుద్దేనపల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో కోలహలం మధ్య గుర్తు చేసుకున్నారు. ఈ పాఠశాలను హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలను 40 మంది విద్యార్థులు, అడిగి తెలుసుకున్నారు. 2009-2010 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. 15 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో వెళ్ళినవారు ఎక్కడో సిరపడ్డవారు కొందరు ఉద్యోగాల్లో కొందరు సహాధర్మచరి నిలుగా కొందరు, వివిధ పరిస్థితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలని కృతుహలంతో ఆనాటి విద్యార్థులైన కొంతమంది విద్యార్థులకు ఆలోచన కలిగింది ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులను నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.
అనంతరంగురువులనుశాలువాలతో,మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో గురువులు ప్రభాకర్, రాజేందర్, రాజేశ్వరరావు, ప్రభాకర్, రాజయ్య, రాజమౌళి, సారంగపాణి, అభిబోద్దిన్, మహేందర్, రఫీ,దయల్, గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగేందర్ రెడ్డి,ఎంపీటీసీ చాడ చైతన్య కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి సంబురాలు -చిన్ననాటి ఆటలు -నేటి విద్యార్థులకు, యువకులకు స్ఫూర్తి కావాలి.

## కాళోజి వాకర్స్ అసోసియేషన్. మహబూబాబాద్.







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 13
మహబూబాబాద్ పట్టణ పరిధిలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా నేడు మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కు ఉదయం 5.30 గం. లనుండి 9.00 గం. లవరకు గ్రామీణ, చిన్ననాటి ఆటలైన టగ్ ఆఫ్ వార్, గోలీల ఆట, చిర్రగొనె ఆట, టైర్ ఆట, బొంగరాల ఆట, వయస్సుల వారీగా వాకింగ్ పోటీలు నిర్వహించడం జరిగినది.
ఈ పోటీలలో సీనియర్ సిటిజన్స్, వాకర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు.
నాటి ఆటలు నేటి తరానికి గుర్తు చేయడానికి మరియు ఆ ఆటల ద్వారా కలిగే మానసిక వికాసం, సమయస్ఫూర్తి, ఐక్యత,శరీరక దారుఢ్యం కలుగుతాయని భావించి ఈ ఆటలు నిర్వహించి.. విజేతలకు మెమంటోలు, బహుమతులు అందజేయడం జరిగినది.
ఈ కార్యక్రమం లో కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణు వర్ధన్, ముఖ్య సలహాదారు మైస నాగయ్య, గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, పెద్ది వెంకన్న, రాచకొండ ఉపేందర్, వేముల రవీందర్, పులి దామోదర్, మేడ వెంకట్, కోడెం శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, కిషన్ నాయక్, లింగాల సాగర్, జిలకర శ్రీహరి, ధరావత్ మోహన్ మరియు కమిటీ బాధ్యులు.తదితరులు పాల్గొన్నారు.

# మాటేడు గ్రామంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

జనసముద్రం న్యూస్ జనవరి -13
తొర్రూర్ మండలంలోని మాటేడు గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభోపేతంగా జరిగింది. మాటేడు గ్రామంలో కొలువై ఉన్న పురాతనమైన వేణుగోపాల స్వామి మన గ్రామంలో ఉండడం అదృష్టం అని గ్రామ ప్రజలు అన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ దేవేంద్రచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజల గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకొని తీర్థ ప్రసాదాలు



స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి. 12,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామీ ఆలయంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నబీబీనగర్మాజీసర్పంచ్మల్లగారిభాగ్యలక్ష్మి.
ఈకార్యక్రమంలోమహిళాభక్తులుతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో మంద జగన్నాథ్ సేవలు చిరస్మరణీయం

## కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

వెల్దండ,జనవరి,14(జనసముద్రం న్యూస్)
నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మంద జగన్నాథం ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఉదయం మంద జగన్నాథం మృతదేహాన్ని హైదరాబాద్ ఆయన నివాసంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పలువురు నేతలతో కలిసి సందర్శించి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో మందా సేవలు చిరస్మరణీయమని,తెలంగాణ సాధన సమయంలో పార్లమెంటులో తెలంగాణ వాదాన్ని గట్టిగా తైనదైన శైలిలో వినిపించిన నాయకుడు మందా అని అన్నారు.నాలుగు పర్యాయాలు పార్లమెంట్ సభ్యుడిగా నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కొరకు అనేక సేవలందించారని, ప్రజాప్రతినిదిగా,వైద్యుడిగా



అనేక సేవలందించి ప్రజల గుండెల్లో మందా నిలిచాడని అన్నారు.మంద జగన్నాథ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు.మంద జగన్నాథ్ కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేసి వారికి నివాళులు అర్పించారు..

# కోళ్ళ పందేల నిర్వాహకులను పట్టుకున్న పోలీసులు




జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 13:
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టపూర్ గ్రామ శివారు డబ్బులు పందెంగా పెట్టీ కోళ్ళ పందేలు ఆడుతున్నారనే సమాచారంతో జైపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జె.శ్రీధర్ తన సిబ్బందితో కలిసి కోడిపందెల స్థావరాలపై దాడి చేసారు.కోడిపందేలు నిర్వహిస్తున్న 13 మందిని,43220 నగదు,రెండు కార్లు,మూడు ద్విచక్ర వాహనాలు,రెండు కోడి కత్తులు,8 సెల్ ఫోన్ లను స్వాధీన పరచుకుని కోళ్ళ పందేలు నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదు నమోదు చేసినట్లు జైపూర్ ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

# సామూహికంగాభోగి పళ్ళు

జనసముద్రం జనవరి 13
బ్యూరో చీఫ్ ఉమ్మడి నీ ఖమ్మం జిల్లా.
మకర సంక్రాంతి సందర్భంగా జనవరి 13వ తేదీ నాడు దివ్య క్షేత్రం భద్రాచలం రంగనాయకుల గుట్టపై సామూహిక భోగి పళ్ళ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఉదయాన్నే ఇళ్ళ ముందుముగ్గులు వేసి భోగి మంటలు వేసుకుని సాయంత్రం భోగి పళ్ళ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పిల్లలకు హారతి చూపించి పిల్లలను ఆశీర్వదించి రేగి పళ్ళు పూలు మొదలగు భోగి పళ్ళు చిరంజీవులు సుబ్రహ్మణ్యం, లక్కీ మొదలగుపిల్లల శిరస్సుపై భోగి పళ్ళు పోసిఆశీర్వదించారు.



# మాజీ ఎంపీ మంద జగన్నాథం కు ఘనంగా నివాళులు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి//
జనవరి 13 హుజురాబాద్)
తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో గళాన్ని వినిపించిన మాజీ ఎంపీ మంద జగన్నాథం అకాల మరణం పట్ల సోమవారం సాయంత్రం హుజురాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి పూల మాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద జగన్నాథం ఆదిజాంబవ అరుంధతీయ సంఘం ఏర్పాటు చేసి మాదిగల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించారన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ కోసం సంపూర్ణ మద్దతుని ప్రకటించి ఉద్యమానికి అండగా నిలిచారన్నారు. ఆయన మరణం దళిత జాతికి తీరని లోటని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ , సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకట రాజం, నాయకులు వేల్పుల రత్నం, డాక్టర్ తడికమల్ల శేఖర్, కట్కూరు రాజేందర్, వేల్పుల ప్రభాకర్, సందెల వెంకన్న, బొడ్డు ఐలయ్య, రామ్ రాజేశ్వర్, ఆకినపల్లి ప్రవీణ్, గడప రాజు, సిరికొండ సమ్మయ్య, లంకదాసరి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram